www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.


ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 343 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Friday, March,27, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం..

- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం - రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి26 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు.



## ఒప్పందం కోసం ఇరాన్.. తాపత్రయం

**కానీ బయటకు చెప్పేందుకు భయపడుతోంది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

వాషింగ్టన్: వాషింగ్టన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని, కానీ ఆ విషయాన్ని బహిరంగంగా అంగీకరించేందుకు వెనకాడుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన ఒత్తిడి వల్లే టెహ్రాన్ చర్చలకు వచ్చిందని, అదే సమయంలో ఇరాన్‌పై సైనికంగా తాము పూర్తి ఆధిపత్యం సాధించామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హౌస్ రిపబ్లికన్ డిన్నర్‌లో ట్రంప్ మాట్లాడుతూ... "వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ, ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తే దేశంలో వ్యతిరేకత వస్తుందని, సొంత ప్రజలే తమను చంపేస్తారని ఇరాన్ నేతలు భయపడుతున్నారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## యూఎస్ ఎఫ్-18 ఫైటర్ జెట్‌ను కూల్చేశాం...

**ఇరాన్ సంచలన ప్రకటన..**



ఢిల్లీ,: పశ్చిమాసియా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రయత్నాలు ముమ్మరమైన వేళ ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాకు చెందిన ఎఫ్-18 ఫైటర్ జెట్‌ను కూల్చేశామని పేర్కొంది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించింది. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను మాత్రం వెల్లడిం చలేదు. ఇరాన్ ప్రభుత్వ టీవీ ఛానల్‌లో విమానం కూల్చివేత వీడియో ఒకటి ప్రసారమైంది. విమానాన్ని మిసైల్ మెరుపువే గంతో ఢీకొట్టినట్టు వీడియోలో కనిపించింది. దాడి తరువాత విమానం అదుపు తప్పిపోయింది. పైలట్ వివరాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ఇక ఇరాన్ ప్రకటనను అమెరికా ఖండించింది. తమ ఫైటర్ జెట్‌ను ఇరాన్ కూల్చలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా స్పందించింది.



## నేడు కవిత పార్టీ ప్రకటన..

హైదరాబాద్, మార్చి 26,: కల్వకుం ట్ల కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. శ్రీరా మనవమి సందర్భంగా పార్టీకి సం బంధించి ఆమె ప్రకటన చేయనున్నా రని సంబంధిత వర్గాల్లో చర్చ జరు గుతోంది. పార్టీ పేరును ఇప్పటికే తెల ంగాణ ప్రజా జాగృతి అని ప్రకటించ గా.. ఆ రోజునే జెండా, అజెండా విడుదల చేయనున్నట్లు సమాచారం.

ఇప్పటికే పార్టీ నమోదు కోసం.. ఈసీ కి దరఖాస్తు చేసుకున్న కవిత.. త్వర లోనే దాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేం దుకు ముమ్మరంగా చర్యలు చేపడుతు న్నారు.తెలం గాణరాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత .. తెలంగాణ జాగృ తి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సం గతి తెలిసిందే.



# పండుగ ఏ రోజు జరుపుకోవాలి..?

## సూర్యోదయ తిథే కీలకం... పండితుల స్పష్టీకరణ

### - శాస్త్రోక్తంగా మార్చి 27నే శ్రీరామనవమి-భద్రాచలం కళ్యాణం కూడా అదే రోజు

కొందుర్గు మార్చి 26(ప్రజాదర్బార్):-హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో ఒకటైన శ్రీరామనవమి తేదీపై ఈసారి భక్తుల్లో విశేషమైన గందరగోళం నెలకొంది. చైత్ర శుద్ధ నవమి తిథి రెండు తేదీల్లో విస్తరించడంతో పండుగను ఎప్పుడు జరుపుకోవాలన్న సందేహం ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ సందిగ్ధ పరిస్థితికి పండితులు శాస్త్రోక్త వివరణతో పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి తిథి మార్చి 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటల 18 నిమిషాలకు ప్రారంభమై, మార్చి 27వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 36 నిమిషాల వరకు కొనసాగుతోంది. దీంతో నవమి తిథి రెండు రోజులకు వ్యాపించడంతో ఏ రోజు శ్రీరామనవమి జరుపుకోవాలనే ప్రశ్న భక్తుల్లో తలెత్తింది. పండితులు చెబుతున్న ప్రకారం, హిందూ ధర్మశాస్త్రాలలో పండుగలను నిర్ణయించేటప్పుడు "సూర్యోదయ తిథి"కి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. అంటే, ఏ రోజు ఉదయం సూర్యోదయ సమయానికి సంబంధిత తిథి కొనసాగుతుందో, ఆ రోజునే ఆ పండుగను జరుపుకోవడం శాస్త్రసమ్మతం. ఈ నియమాన్ని అనుసరించి ఈసారి మార్చి 27వ తేదీ ఉదయం సూర్యోదయానికి నవమి తిథి కొనసాగుతుండటంతో, అదే రోజు శ్రీరామనవమి జరుపుకోవాలని పండితులు స్పష్టంగా సూచిస్తున్నారు. శ్రీరామనవమి అనేది భగవాన్ శ్రీరాముని అవతార దినంగా భావించబడే పవిత్రమైన రోజు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. శ్రీ సీతరాముల కళ్యాణం, ప్రత్యేక పూజలు, వేదపారాయణాలు నిర్వహించబడతాయి. ముఖ్యంగా సీతారాముల కల్యాణం నిర్వహించడం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలలో శ్రీరామనవమి సందర్భంగా జరిగే అత్యంత ప్రసిద్ధ ఉత్సవాలలో ఒకటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవం. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ సంవత్సరం



కూడా మార్చి 27వ తేదీన భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తుల రాకకు సిద్ధమయ్యారు. శ్రీరామనవమి రోజు భక్తులు ఉపవాసం ఉండటం, శ్రీరాముని నామస్మరణ చేయడం, రామాయణ పారాయణం వినడం వంటి ఆచారాలు పాటిస్తారు. ఇంటింటా పానకం, వడపప్పు, చల్లని నీటి పానీయాలు నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ పండుగ ద్వారా ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను మన జీవితాల్లో అలవరచుకోవాలని పెద్దలు సూచిస్తుంటారు. ఇక గ్రామీణ ప్రాంతాలలో శ్రీరామ నవమి వేడుకలు మరింత ఉత్సాహంగా జరుగుతాయి. భజన కార్యక్రమాలు, అన్నదానాలు, శోభాయాత్రలు నిర్వహిస్తూ గ్రామాలు పండుగ వాతావరణంతో కళకళలాడుతాయి. యువత, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారు. మొత్తం మీద ఈసారి నవమి తిథి రెండు రోజులకు వ్యాపించినప్పటికీ, శాస్త్రోక్తంగా సూర్యోదయానికి నవమి తిథి ఉన్న మార్చి 27వ తేదీనే శ్రీరామనవమి జరుపుకోవాలని పండితులు తేల్చిచెప్పారు. దీంతో భక్తుల్లో నెలకొన్న సందిగ్ధానికి పూర్తిగా తెరపడింది.

# జనంతో నిండుకున్న ప్రభుత్వ ఆసుపత్రి

### - మెగా వైద్య శిబిరానికి అపూర్వస్పందన- ప్రజలకు అందుబాటులో వైద్య నిపుణులు-వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించిన ప్రజలు





ప్రజాదర్బార్, యాచారం, మార్చి 26: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజు యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉండడంతో మండల పరిధి నుండే కాకుండా ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున ప్రజలు ఈ వైద్య శిబిరానికి తరలివచ్చారు. గంటల తరబడి వైద్య పరీక్షల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రి లోపల వచ్చిన జనానికి స్థలం సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణలో ప్రజల కోసం టెంట్ లు ఏర్పాటు చేయకపోవడంతో కొంత మేరకు నిరుత్సాహం చెందారు. యాచారం మండల కేంద్రంలో ఒక్కరోజు ప్రభుత్వాసుపత్రిలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తే ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారు అంటే అర్థం చేసుకోవచ్చు. ఇక ప్రతినిత్యం ఈ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు అందించే సేవలను ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటారు అనేది మనం ఊహించుకోవచ్చు. కావున ఈ ప్రాంతంలో నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించి ఈ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు. గురువారం రోజు వందల కొద్ది జనం ప్రభుత్వాసుపత్రికి తరలివచ్చారు. స్త్రీ రోగ నిపుణులు ( గైనకాలజిస్ట్) డాక్టర్ పి. సిరిచందన, పిల్లల వైద్య నిపుణులు (పీడియాట్రీషియన్) డాక్టర్ టి.స్రవంతి, నేత్ర వైద్య నిపుణులు (ఆప్తమాలజీ) డాక్టర్ జి.ప్రియాంక, కీళ్ల మరియు ఎముకల నిపుణులు (ఆర్థోపెడిక్) డాక్టర్ అఖిల్ మైగ్, దంత వైద్య నిపుణులు (డెంటల్) డాక్టర్ కె.లక్ష్మి, జనరల్ మెడిసిన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ వీర ప్రసాద్ ప్రజలకు అందుబాటులో ఉండి వారు ప్రత్యేక వైద్య సేవలను అందించారు. యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలను పెద్ద ఎత్తున యాచారం ప్రభుత్వాసుపత్రికి రప్పించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల వైద్యుల నుండి వారికి అవసరం ఉన్న సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి, పీ.హెచ్.సి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వను

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి26(ప్రజాదర్బార్)వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతులకు ఎక్కడ అన్యాయం జరగనివ్వమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం వికారాబాద్ కూరగాయల మార్కెట్(బీట్లు )ను వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయలు విక్రయించడానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతిరోజు కూరగాయల ధరల పట్టికను క్రయావిక్రయాలను మార్కెట్ కమిటీ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అనంతరం వెజిటేబుల్ మార్కెట్ కమిషన్ దారులకు కొన్ని పలు సూచనలు చేశారు. అందులో భాగంగా ప్రతి రైతుకు మంచి ధర వచ్చే విధంగా సహకరించాలని మరియు ముట్టిలు, హమాలీ వ్యవస్థ పూర్తిగా తొలగిస్తున్నామని మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా తమ వ్యాపారం నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ మాత్రమే తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి విక్రయానికి సంబంధించిన తడ్ పట్టి (రసీదు ) తప్పకుండా రైతులకు ఇవ్వాలని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కమిషన్ దారుల లైసెన్స్ లు రద్దు చేయబడతాయని,రైతులు లాభపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కూరగాయల బజార్లో త్వరలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ మార్కెట్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టారెడ్డి, మరియు కమిషన్ ఏజెంట్ లు మార్కెట్ కమిటి కార్యాలయ సిబ్బంది రాజు, ఆనంద్, రవి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం





ముత్తారం,మార్చి26(ప్రజాదర్బార్)లోక కల్యాణార్థం అవతరించిన ఆదర్శ దంపతులు, జగదభిరాముడు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ సంబరాలు ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే ఈ వేడుకల మొదటి రోజున'పాలకొరక'కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కాసార్లగడ్డ బస్టాండ్ ఆవరణ నుండి హనుమాన్ ఆలయం వరకు భక్తులు భారీ'శోభాయాత్ర'నిర్వహిం చారు. కేసరి వర్ణ వస్త్రాలు ధరించిన హనుమాన్ భక్తులు,మంగళ హారతులతో మహిళలు ఈ యాత్రలో పాల్గొనగా,"జై శ్రీరాం -జై హనుమాన్"నినాదాలతో పట్టణ వీధులన్నీ మారుమోగిపోయాయి .శ్రీరామ చంద్రమూర్తి,సీతాదేవి చిత్రపటాలతో అలంకరించిన వాహనం శోభాయాత్రకు ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చింది. శోభాయాత్ర అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పవిత్ర 'హోమ' కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక శాంతిని కాంక్షిస్తూ జరిపిన ఈ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆహుతులను సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు,హనుమాన్ భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు,తోరణాలు,పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రసాద వితరణ,తాగునీరు వంటి ఏర్పాట్లను ఆలయ కమిటీ పక్కాగా చేపట్టింది. నేడు జరగబోయే సీతారాముల ఎదుర్కోలు,కళ్యాణ మహోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## పోరు దీక్ష' పోస్టర్ ను ఆవిష్కరించిన

# అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్

అయిజ మార్చి 26(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ స్వగృహం నందు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం (దీ=ాఎ) ఆధ్వర్యంలో "పోరు దీక్ష" కార్యక్రమ పోస్టర్ ను మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమం బిఆర్ఎస్వీ జిల్లా కో- ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో జరగగా,మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను విడుదల చేసి అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగుల కోసం కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరు దీక్షను చేపడుతున్నారు. ఇందులో భాగంగా మార్చి 30వ తేదీ సోమవారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ముందు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యగలరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మల్లికార్జున రెడ్డి, గుడిదొడ్డి హనుమత రెడ్డి,టౌన్ అధ్యక్షుడు మధు,కౌన్సిలర్లు, బిఆర్ఎస్వీ మరియు యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థి మరియు నిరుద్యోగ లోకానికి అండగా ఉంటామని ప్రకటించారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల సాధన కోసం మార్చి 30న జరిగే ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి- ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎన్ఆర్ఈజిఎస్ పనులకు శంకుస్థాపన

జిన్నారం, మార్చి 26 (ప్రజాదర్బార్): గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, రామిరెడ్డిబావి, కానుకుంట గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజిఎస్) కింద మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంతర్గత రహదారులతో పాటు గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర



మం లో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై

# ధర్మభిక్షం విగ్రహం నెలకొల్పాలి:సిపిఐ

నిజామాబాద్ మార్చి 26: ప్రజా దర్బార్ ప్రతినిధి: సిపిఐ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, నైజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాట ఉద్యమ రూపకర్త, దున్నేవాడికే భూమి కావాలని మరియు గీసే వాడికే చెట్టు ఉండాలని పోరాడిన నాయకుడు అమరజీవి కామ్రేడ్ ధర్మబిక్షం అని అన్నారు ఆయన కృషితోనే నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్లు సొసైటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సొసైటీలు ఏర్పాటైన లక్ష్యం ప్రకారం గీతా కార్మికులు కల్లు కల్తీ లేకుండా ప్రజలకు అందించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ నాయకులు పి. హన్మండ్లు, కుషాల్, రజాక్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన రవిచంద్రకు ఘన సన్మానం

అయిజ మార్చి 26 ( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రవిచంద్ర "నమూనా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం" (వీశీసవశ్రీ ఖఅఈవస చీఫ్ఱశీఅం)లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు గాను, ఆయనను ఐజ మండల ఇన్చార్జి ఎంఈఓ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు దయాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో బుధవారం ఐడిఓసి (×ఱూజ) సమావేశపు మందిరంలో "తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని 22 పీఎం శ్రీ (ూవీ ాఎ=×) పాఠశాలల నుంచి సుమారు 44 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఇందులో అద్భుత ప్రదర్శన కనబరిచిన రవిచంద్ర రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాములు దయాల్ మరియు



నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి అంతర్జాతీయ స్థాయి అంశాలపై అవగాహన పెంచుకోవడం అభినందనీయమని, రవిచంద్ర రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. పాల్గొన్న వారు,

## కరీంనగర్ లో హీరోయిన్ మెహరీన్ సందడి.

### - హాయ్ కరీంనగర్ అంటూ సందడి-- డాల్ఫిన్ హాస్పిటల్ ప్రారంభోత్సవం..





ప్రజాదర్బార్, కరీంనగర్ :ప్రముఖ సినీ నటి, 'ఎఫ్-2' ఫేమ్ మెహరీన్ ఫిర్జాద్ కరీంనగర్ నగరంలో సందడి చేశారు. సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన డాల్ఫిన్ హాస్పిటల్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్ వైద్యుల అంజనీకుమార్, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ బి.రమేష్, డాక్టర్ కె. సురేష్ కుమార్, డాక్టర్ కంది ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ ఎ. హృదయ రంజన్, డాక్టర్ హర్ష మందల, డాక్టర్ దీప గంజి, మేనేజర్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన ఆమె, అక్కడి వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్ కు రావడం సంతోషంగా ఉందన్నారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. కరీంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు అత్యాధునిక సదుపాయాలతో ఈ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి డైరెక్టర్లు మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారుల సమగ్ర ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా నగరంలో ఏర్పాటు చేసిన 'డాల్ఫిన్ హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రెన్' ఆస్పత్రిలో నియోనేటల్ ఐసీయూ, పీడియాట్రిక్ ఐసీయూతో పాటు స్త్రీరోగ, ప్రసూతి విభాగాల్లో ప్రత్యేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హై-రిస్క్ గర్భధారణల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, 24గంటల అత్యవసర వైద్యం, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అనుభవజ్ఞులైన వైద్య బృందంతో, నైతిక విలువలతో కూడిన తక్కువ ఖర్చుతో కూడిన వైద్యం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య రంగ ప్రముఖులు, విశిష్ట అతిథులు బి. రేణుక, కంది నమ్రత, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశాల కొరకు జిల్లా స్థాయి ఎంపికలు

### జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ ఓలేటి జ్యోతి



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (ప్రజాదర్బార్): జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ 2026-27 తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం, జిల్లా కలెక్టర్ అనుమతి తో 2026-27 సంవత్సరానికి గాను 4వ తరగతి బాల, బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని లిజిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ ఓలేటి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని 18 మండలాల మండల స్థాయిలో సెలెక్ట్ అయిన బాల, బాలికలకు మార్చి 31వ తేదీన ఉదయం 8.00 గంటల కు ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లాఎంపిక పోటీలు జరుగునని అన్నారు. బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 ఇంటు 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి 9 రకముల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఇందులో అర్హత సాధించిన బాలికలు 10 మంది, బాలురు 10 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాల, బాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు మరియు స్టడీ ధ్రువీకరణ పత్రము, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు మరియు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్ మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) వెంట తీసుకుని రావాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన బాల, బాలికలు జిల్లా స్థాయి సెలెక్షన్స్ కు హాజరుకాగలరు. మరిన్ని వివరాలకు సెల్. 94406306810 ను సంప్రదించాలని సూచించారు.

## అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

### - పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - ఐటీసీ ఆధ్వర్యంలో కంప్యూటర్లు, పారిశుధ్య వాహనాల పంపిణీ





జిన్నారం, మార్చి 26 (ప్రజాదర్బార్): అభివృద్ధి కార్యక్రమాల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమీన్‌పూర్ సర్కిల్‌లోని బొల్లారం డివిజన్ పరిధిలో ఐటిసి లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు రూ.32 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 15 కంప్యూటర్లు, 2 ప్రింటర్లు బొల్లారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు తెలంగాణ మోడల్ స్కూల్‌కు అందజేశారు. అలాగే మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రిచక్ర సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీసీ సంస్థ తన సామాజిక బాధ్యత (సియస్ఆర్)లో భాగంగా పాఠశాలల అభివృద్ధి, పారిశుధ్యం పెంపొందించేందుకు అందించిన సహకారం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు సంస్థలు మరింతగా ముందుకు రావాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గం లో ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. (, విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు వేణుపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, సతీష్, రత్నం, కృష్ణ, బీసీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భైంసా శ్రీ సరస్వతి శిశు మందిర్

## పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 26 (ప్రజా దర్బార్):నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గుజరి గల్లీలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువారం శ్రీరామనవమి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో శ్రీరాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భజనలు, కీర్తనలు చేశారు. శ్రీరాముని జన్మోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణాన్ని పూలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థులు శ్రీరాముని జీవిత గాథను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మం, నిజాయితీ, కర్తవ్యనిష్ఠకు ప్రతీక అని, ఆయన ఆదర్శాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరించాలని సూచించారు. విద్యార్థులు కూడా భక్తి భావంతో కార్యక్రమంలో పాల్గొని శ్రీరామునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు వివిధ వేషధరణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రబంధకారులు జిల్లా కార్యదర్శి గోపాల్, భైంసా పాఠశాల కార్యదర్శి తోట రాము, శివకుమార్ రాజు, ధర్మపురి లక్ష్మణ్ గుజ్జలవార్, పాఠశాల ప్రధ నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకొని శ్రీరాముని ఆశీస్సులు కోరుకున్నారు.

## పోగొట్టుకున్న పది మొబైల్ ఫోన్లు యజమానులకు చేరవేత -- చింతపల్లి పోలీసుల శ్రమ ఫలితం

### - ఆధునిక సాంకేతికంతో గుర్తించి ఒకేసారి బాధితులకు అందజేసిన ఎస్సై ముత్యాల రామ్మూర్తి- బాధితుల ఆనందం -- పోలీసుల సేవలకు ప్రశంసలు




చింతపల్లి, మార్చి 26 (ప్రజాదర్బార్): నలగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న పది మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా గుర్తించి యజమానులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ, వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు తమ తమ పనుల నిమిత్తం చింతపల్లికి వచ్చి ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాడ్గుల మండలం నల్లాచెరువు గ్రామానికి చెందిన కట్ట బాలామణి, దేవుల తండాకు చెందిన వాడిత్య కళ్యాణ్, చింతపల్లి నివాసి ఎర్ర కిరణ్, కొండమల్లేపల్లి మండలానికి చెందిన నూతనగంటి తిరుమలయ్య, చింతపల్లి నివాసి ఎర్ర రాజు, దేవుల తండాకు చెందిన వన్కూడవత కమల, చింతపల్లి గ్రామానికి చెందిన చింతకాయల ఆంజనేయులు, దేవరకొండ నివాసి చిలుకూరి రాజేష్, మహబూబ్ నగర్ జిల్లా చందాపూర్‌కు చెందిన దేవిరెడ్డి శైలజ, అలాగే చింతపల్లి నివాసి యాచారపు ఆంజనేయులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు వివరించారు. పోలీసులు ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగించి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని ఈ రోజు ఒకేసారి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ కోల్పోయిన ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ చింతపల్లి పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం పోలీసుల కర్తవ్యనిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి: జిల్లా కలెక్టర్

### అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



గీసుగొండ ప్రజాదర్బార్ మార్చి 2026 రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. గీసుకొండ మండలం దసరు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దసరు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలన--ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఆ గ్రామ గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షతనా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పాడి రైతుల అవగాహన కోసం సంచార ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు. జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశువులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే ముఖ్యమైన వ్యాధి. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలుతుంది. వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహిస్తున్నారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత ప్రాంతంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పేరుతో నిర్బంధ రాజ్యం

### డివైఎఫ్ఐ నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్యంపై దాడి.

### - డివైఎఫ్ఐకరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్




ప్రజాదర్బార్, కరీంనగర్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుతో యువత హక్కుల కోసం నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ నిర్బంధ పాలన కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను గురువారం ఉదయం నుండి ముందస్తుగా అరెస్టు చేయడం, ఇళ్ల వద్దనే నిర్బంధించడం, ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై బహిరంగ దాడి. జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి అరవింద్, నాయకులు అజేయ్‌లతో పాటు అనేక మందిని అక్రమంగా అరెస్ట్ చేసి కరీంనగర్ 2వ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రభుత్వం దౌర్జన్యానికి నిదర్శనం. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం చరిత్రలోనే అతిపెద్ద ద్రోహమన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వం యువత భవిష్యత్తును చీకట్లో నెట్టిందన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకపోవడం నిరుద్యోగ యువతపై దారుణ అన్యాయం అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం స్పష్టమైన మోసం అని విమర్శించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం యువతను తీవ్ర నిరాశలోకి నెడుతోందన్నారు. యువత సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు, నిర్బంధాలు, కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను ఇళ్ల వద్దనే నిర్బంధించడం ప్రభుత్వం భయపడుతున్న సంకేతమన్నారు. యువత ఉద్యమాన్ని అణచివేయాలని చేసే ప్రతి ప్రయత్నం తిరుగుబాటుకు దారితీస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి హామీని తక్షణమే అమలు చేయాలని, క్రీడ రంగానికి అధిక నిధులు కేటాయించి యువతకు ప్రోత్సాహం కల్పించాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, నూతన పరిశ్రమలు నెలకొల్పి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు సృష్టించాలని డిమాండ్ చేశారు యువత హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని అణచివేయాలని ప్రభుత్వం చేసే ప్రతి ప్రయత్నాన్ని డివైఎఫ్ఐ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, అరెస్టులు, నిర్బంధాలు ఉద్యమాన్ని ఆపలేవని, యువత సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాల్లోకి రావాలి

### -ఎన్ వి రాకేష్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు




కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 26 భారత స్వాతంత్ర్య సంగ్రామ విప్లవ కెరటాలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాసంఘాలు పి వై ఎల్ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి మండలం మాదారం గ్రామంలో కొవ్వొత్తులతో భగత్ సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ ఏఐయూకేఎస్ డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ అరుణోదయ జిల్లా నాయకులు వేములపల్లి వీరన్న లు మాట్లాడుతూ.. దేశ విముక్తి కోసం అతి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు అజరామరమని కొనియాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నేటి యువత వారి ఆశయాలను అందిపుచ్చుకొని, ప్రజా సమస్యల పరిష్కారానికి విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, దోపిడీ లేని సమాజం కోసం పోరాడటమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

## పశువులకి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



కుంరంభీమ్ ఆసిఫాబాద్ ఫోటోగ్రాఫర్ 26(ప్రజాదర్బార్) వాంకిడి మండల లోని కోమటిగూడ గ్రామపంచాయతీలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోవా మొతిరం ఉప్ప సర్పంచ్ కోట్రంగే విజయ్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు టీకాలు చేశారు. అలాగే గ్రామస్తులు పవన్ , శ్రీనివాస్, మనోహర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం



హుస్నాబాద్ మార్చ్ 26 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యాపీఠ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలలో భాగంగా విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని అలాగే ఈ విద్యా సంవత్సరం కరపత్రాలను ప్రబంధకారిని సహకారంతోవిడుదల చేయడం జరిగింది సిద్దిపేట ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ సిద్దిపేట్ కార్యదర్శి సాంబశివరావు పాఠశాల ప్రబంధకారిణి మరియు సమితి సభ్యులు బొమ్మగాని సతీష్, ప్రధానాచార్య, మాతాజీలు ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాలయా లలో ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు



మంగపేట, మార్చి 26 (ప్రజాదర్బార్): శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం జరుగుతున్న సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో గురువారం ఉదయం నుంచి ముందస్తు వేడుకలు ప్రారంభమయ్యాయి. గుడి మేలుకొలుపు, మండే మెలుగుట, మూల విరాట్లకు అభిషేకాలు నిర్వహించి ముస్తాబు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగించి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రాంగణాలను చుట్టూ కళ్యాణం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. కళ్యాణం క్రతువు జరుగుటకు ముందుగా నిర్వహించే కార్యక్రమాలన్నీ గురువారం రాత్రి వరకు ముగించారు. ఆలయాలల కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు పుర ప్రముఖులు మొదటిరోజు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లో స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు గడువు పొడిగింపు

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి26 నాగర్కర్నూల్ :ఎస్సీ యాక్షన్ ప్లాన్ ఫేజ్-1 దరఖాస్తు గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్ గోపాల్ నాయక్ ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపారు.బ్యాంకు అనుసంధానంతో టూ వీలర్, త్రీ వీలర్, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ పంపు సెట్లు, మైనర్ ఇరిగేషన్ ,డెయిరీలు, వ్యవసాయ డ్రోన్లు, వ్యవసాయ పరికరాలు, మల్బరీ పట్టు పురుగుల పెంపకం, పందిరి కూరగాయల పెంపకం, పామాయిల్ మొక్కల పెంపకం, మైనర్ ఇరిగేషన్ కోసం మరియు నైపుణ్య అభివృద్ధి శిక్షణ తదితరాల కోసం ౧+ వాదీవీమీ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.



# బాలల పరిరక్షణ మనందరి బాధ్యత

### తీదేడు గ్రామంలో "మిషన్ వాత్సల్య పథకం"పై అవగాహన కార్యక్రమం

తీదేడు, మార్చి 26 (ప్రజా దర్బార్): బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తీదేడు గ్రామ సర్పంచ్, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "మిషన్ వాత్సల్య పథకం"పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి బాలుడు పాఠశాలకు వెళ్లేలా చూడటం, బాల కార్మికత్వాన్ని నిర్మూలించడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా కాపాడటం సమాజం కర్తవ్యం అని అన్నారు. అలాగే, బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి,



వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, ఐసిపిఎస్ సభ్యులు రాము, అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# గోడకొండ్లలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఘన ఏర్పాట్లు

### 27న కళ్యాణోత్సవం, మార్చి 28న రథోత్సవం- వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అల్లువాలా జంగయ్య




చింతపల్లి, మార్చి 26 (ప్రజాదర్బార్): చింతపల్లి మండలంలోని గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం, రథోత్సవం సందర్భంగా ఆలయం పండుగ శోభతో ముస్తాబైంది. గ్రామమంతా భక్తి వాతావరణంలో మునిగిపోయి, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ, గ్రామ



పెద్దలు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేశారు. మార్చి 27న కళ్యాణోత్సవం, మార్చి 28న రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అల్లువాలా జంగయ్య గౌడ్ తెలిపారు. ఇటీవల గోడకొండ్ల గ్రామంలో జరిగిన సమావేశంలో గ్రామ నాయకులు, భక్తులు కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సంకల్పించారు.గ్రామస్థులు, యువత, భక్తులు పెద్దఎత్తున సహకరిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, గ్రామానికి ఆధ్యాత్మిక కాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. పరిసర గ్రామాల భక్తులను పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ బ్రహ్మోత్సవాలు గోడకొండ్ల గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం:జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు....

మెదక్ ప్రతినిధి, మార్చి 26: ( ప్రజా దర్బార్ ) పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు, వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు.


అదేవిధంగా, పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా



అమలు చేయాలని సూచించారు. ఇక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందిస్తామని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# రమణీయం శ్రీరామనామం బియ్యపు గింజలపై శ్రీరామ నామశీ...

అయిజ మార్చ్ 26 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలము ప్రతి బియ్యపు గిశీజల పై తినే వాడి పేరు రాసి ఉంటుంది అంటారు కానీ ఈ స్వామి వారికి మాత్రం ప్రతి గింజ మిద రామ చేంధ్రుడిపేరే కనిపిస్తున్నది ప్రతి సశీవత్సరం శ్రీరామ నవమి శుద్ధనవమి పునర్వసు నక్షత్రం లో ప్రతి సశీవత్సరం శ్రీశ్రీశ్రీ సీతా రాములోరి కల్యాణం లో ఉపయోగిశీచే అక్షింతలు లో కలిపే భక్తి శ్రద్ధలతో విశేషంగా కల్యాణంలో ఉపయో గిశీచి శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష అనేటివశీటి సంకల్పశీతో ప్రతి సశీవత్సరం 41రోజులు ముప్పయి అరువేయిల నూటా పదహారు బియ్యపు గింజలపై0 2009 సశీవత్సరం నుండి2026 సవాత్సరం సశీవత్సరం వరకు శ్రీరామ నామాలు జపిస్తూ అందరి మన్ననలు పొందుతూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా అయి జపట్టణంలో తుపాత్రల ఆచార్య చక్రవర్తి చార్యులు గత పదహారు సశీవత్సరాలుగా అత్యత భక్తి శ్రద్ధలతో రచిస్తునాడు ఈ రచించిన నామాలు బియ్యపు గింజలను శ్రీరామ నవమి శ్రీశ్రీశ్రీ సీతా రాముల కల్యాణం విశిష్టత సందర్భంగా వీటిని



ఉపయోగిస్తునట్లు జోగు లాంబ గద్వాల జిల్లా అర్చక సం ఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు తెలియ జేశారు.

## మేళ్లచెరువు మండల కేంద్రంలో ముందస్తు డివైఎఫ్ఐ నాయకులు అరెస్టు

మేళ్లచెరువు మార్చి 26 ప్రజా దర్బార్ మేళ్లచెరువు మండల కేంద్రంలో ఈరోజు జరగబోయే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ ముట్టడికి యువతని పిలుపునివ్వగా మండల ప్రధాన కార్యదర్శి భావన ఆదినారాయణ ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా యువతకి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ ఉద్యోగుల నోటిఫికేషన్ క్రీడాభివృద్ధికి నిధులు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయలేదని ఆరోపించారు

## శివసేన రెడ్డిని కలిసిన కౌన్సిలర్ సాయి చరణ్ గౌడ్..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి26: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (ాయిా) చైర్మన్, వనపర్తి ణజజ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డినీ ఆదిలాబాద్ దాస్నపూర్ వార్డు కౌన్సిలర్ సాయి చరణ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.హైదరాబాద్ లో ఆయనను కలిసిన సాయి చరణ్ గౌడ్ తో శివసేన రెడ్డి ముందుగా వార్డు కౌన్సిలర్ గా గెలిచిన సందర్భంగా శాలువాతో సత్కరించి,అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువకులకు మంచి అవకాశాలు ఇస్తుందని చిన్న వయసులోనే ప్రజాప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలము సైతం ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులోనే అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్ గా గెలిచినందుకు శాలువాతో సత్కరించి అభినందించడం ఆనందంగా ఉందని సాయిచరణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇందులో రాంపూర్ మాజీ సర్పంచ్ భోజరెడ్డి తదితరులు ఉన్నారు.

## మాదన్నపేట రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలిన



నర్సంపేట (ప్రజాదర్బార్)26 మార్చి :పట్టణంలోని మాదన్నపేట రోడ్డు వెడల్పు కోసం చేపట్టిన పనులను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మార్గం సుగమమైందని, రోడ్డు వెడల్పుతో ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అతి త్వరలో రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేసి మాదన్నపేట చుట్టుపక్క ల గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద, గుంతల సమస్య నుండి విముక్తి కలిగిస్తామని వెల్లడించారు. నర్సంపేట పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, శ్రీరామోజు రోజా రాణి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో గేమ్‌పాయింట్ స్పోర్ట్స్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, మార్చి 26 (ప్రజా దర్బార్) : సాంకేతికతతో కూడిన క్రీడా సేవల సంస్థ 'గేమ్‌పాయింట్' హైదరాబాద్‌లోని కొంపల్లిలో అత్యాధునిక మల్టీ స్పోర్ట్స్ సెంటర్ ను వి.సి.మింట్ ప్రతినిధి ఆదిత్య వూచి, సుచిత్ర అకాడమీ వ్యవస్థాపకుడు ప్రవీణ్ రాజు చేతుల మీదుగా ప్రారంభించినట్లు గేమ్ పాయింట్ వ్యవస్థాపకులు ఆదిత్య రెడ్డి, సిద్ధార్థ్ రెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ప్రొఫెషనల్ స్పోర్ట్స్ సెంటర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన నెట్‌వర్క్‌ను 13 కేంద్రాలకు పెంచుకునట్లు తెలిపారు. ఇందులో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలకు అంతర్జాతీయ స్థాయి వసతులు ఉన్నాయని తెలిపారు. చిన్నారులు, పెద్దలకు ప్రొఫెషనల్ ట్రైనింగ్ అందించడమే కాకుండా 'బుక్-అండ్-ప్లే' పద్ధతిలో అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యుత్తమ క్రీడా నగరంగా మార్చడమే తమ లక్ష్యమని చెప్పారు.



## సొంత నియోజకవర్గాలకే మంత్రుల ప్రాధాన్యత ...

# ఏజెన్సీ నియోజకవర్గాల నిర్లక్ష్యం

**- వైరా, ఇల్లందు శాసన సభ్యులు సాగు నీరు కోసం గళం విప్పాలి- సీతారామ ప్రాజెక్టు నిధులు లేమికి ముగ్గురు మంత్రులదే భాధ్యత -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ - సంక్షేమ పథకాకేటాయింపులు పెంచాలి -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండె బోయిన నాగేశ్వరరావు**

కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 26 జిల్లా లోని ముగ్గురు మంత్రులు తమ సొంత నియోజకవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల భూమి కి సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తిచేయాలి అందుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కారేపల్లి క్రాస్ రోడ్ లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు , వజ్జా రామారావు అధ్యక్షతన జరిగినఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా ముగ్గురు మంత్రులు తమ సొంత నియోజకవర్గ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తు గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు . గిరిజన నియోజకవర్గాలకు సాగు నీరు అందించేందుకు వైరా, ఇల్లందు శాసన సభ్యులు గళం విప్పాలి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం కు శాసనసభ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న సీతారామ ప్రాజెక్టు మిగిలిన పనుల కు 9000 కోట్ల రూపాయలు అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 336 కోట్ల రూపాయలు నిధులు కేటాయింపులు చేయుడం పై ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.గోదావరి నది పై సీతమ్మ బ్యారేజి నిర్మాణం పూర్తి చేయకుండా సాగు నీరు 2026 ఆగస్టు 15 నాటికి అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైరా రైతు సభలో ప్రకటించారు అని గుర్తు చేశారు. కేసిఆర్ ప్రభుత్వం పూర్తి చేసిన పనులు ఆధారంగా నీరు కొని ప్రాంతాలకు అందించే ప్రయత్నం తప్ప , పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే పనులు పూర్తి చేయడం లేదని అన్నారు, కారేపల్లి, కామేపల్లి రెండు మండలాల్లో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సాగు నీటి వనరులు కల్పించలేదు అన్నారు, బుగ్గ వాగు మీద విశ్వనాథపల్లి వద్ద రాజ్య సభ మాజీ సభ్యులు యల్లమంచిలి రాధాకృష్ణ మూర్తి నిధులు నుంచి ఏర్పాటు చేసిన లిఫ్ట్




ఇరిగేషన్ పనిచేయక పోయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయిన ప్రధాన కాలువలు ఆధారంగా కామేపల్లి, కారేపల్లి మండలాల్లో భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు విద్యా, వైద్య రంగాలకు నిధులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండె బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్, క్రేంబిడ్జి స్థాయిలో తెలంగాణ విద్యార్థులకు విద్యా అందించాలంటే ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటిలో అత్యంత నాణ్యమైన వసతులు, సౌకర్యాలు కల్పించడం తోపాటు విద్యా లో ఉన్న అంతరాలను రూపు మా పాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ భీమా పథకం కుటుంబ సభ్యులు అందరికీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు. లోపభూయిష్టంగా ఉన్న విద్యా విధానం మూలంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యా విధానాన్ని అన్ని స్థాయిల్లో సంస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, కేసాగని ఉపేందర్, ఏడుకొండలు ,రాంబాబు, విశ్వనాథ పల్లి ఉపసర్పంచ్ ధన్నం, సైదులు నిర్వాసితుల సంఘం నాయకులు షరిఫ్, సంగెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి26: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక సినిమారోడ్ లోని జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో 98వ మహాజన సభ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆర్థిక స్థితిగతులు, బడ్జెట్ అంచనాలు, ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బ్యాంకు వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బ్యాంకు ఖర్చులను తగ్గించి, లాభాల బాటలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ప్యాక్స్ పరిధిలో రుణాల రికవరీ ఆశించిన స్థాయిలో లేని చోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికవరీ రేటును పెంచడం ద్వారానే బ్యాంకు బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సహకార




సంఘాల బలోపేతం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుందని వివరించారు. నానో యూరియా స్టాక్ ను అధిక మొత్తంలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ?ఈ సమీక్షా సమావేశంలో సీఈఓ రవి కుమార్, జీఎం సూర్య ప్రకాష్, డిఆర్ ఓఎస్డి సింహచలం, సీనియర్ అధికారులు, పిఏసిఎస్ పిఐసి చైర్మన్లు, నాబార్డ్, బ్యాంకు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతనంగా నిర్మించిన గృహప్రవేశం లో పాల్గొన్న,,లక్ష్మారెడ్డి





ప్రజాదర్బార్. కందుకూర్ మార్చ్, 26 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నీ కందుకూరు మండలం లోని ముచ్చర్ల గ్రామం ఇందిరమ్మ ఇల్లు నూతనంగా నిర్మించిన ఇండ్ల ప్రారంభోత్సవానికి హాజరైన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కి చ్చన్న గారి లక్ష్మారెడ్డిపాల్గొనడం జరిగింది.సంక్షేమ పథకాలన్నీ ఆడపడుచులకే. అర్హు లైన వారందరికీ. ఇండ్ల పంపిణి జరుగుతుందని. ఆయన అన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సహపంక్తి భోజనం. చేశారుభోజన అనంతరం కందుకూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కొన్ని గ్రామాలు. కొత్తూరు. గపూర్ నగర్. ముచర్ల ,, గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు ప్రారంభిచారు . సో శీతింటి కళలను నెరవేర్చుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని లక్ష్మారెడ్డిఅన్నారు ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులతో కలిసి ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ నేతలతో కలిసి గృహప్రవేశాలలో పాల్గొన్నారు. కొత్తూరు గ్రామ పంచాయతీ సర్పంచ్. వార్డు సభ్యులు. కలిసి లక్ష్మారెడ్డి కి సన్మానం చేశారు.... సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతోనే ఇస్తున్నామని కేఎల్ఆర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సహా ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతికేలా... డ్వాక్రా రుణాలు, సోలార్ ప్లాంట్లు ఇలా మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు కందుకూరు కాంగ్రెస్ నాయకులు నాయకురాళ్లు. ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ నేతలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తడి పొడి చెత్త రీసైక్లింగ్ చేసి ఎరువుల తయారీ..!

**- పట్టణ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి**
**- ప్లాస్టిక్ కు బదులు స్టీల్ బ్యాంక్ ను వాడాలి.-దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్**

హుస్నాబాద్ మార్చి 26 ప్రజాదర్బార్:హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 9 వ వార్డ్ లో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, చెత్త ను వేరు చేయకపోతే డంపింగ్ యార్డ్ లో చెత్త పేరుకు పోతుందని దాని వల్ల పట్టణానికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, దీనికి పట్టణ ప్రజలు అందరూ బాధ్యతగా తీసుకుని చెత్తను వేరు చేయాలని, చెత్తను వేరు చేయడం వల్ల తడి చెత్త తో ఎరువు తయారు చేసుకోవచ్చుని, పొడి చెత్త ను రీసైక్లింగ్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని, ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా మరియు ఆరోగ్యకరమైన పట్టణం గా తయారు చేయడంలో పట్టణ ప్రజలందరూ




భాగస్వాములు కావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ సంపత్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ వెంకటస్వామి, బేసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,వార్డ్ ఆర్ పి శారద, అంగన్వాడి టీచర్,ఆశా వర్కర్ ,జవాన్ ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి పైపులకు మోటార్లు పెడితే కఠిన చర్యలు:

### - కమిషనర్ సైదులు హెచ్చరిక

అయిజ మార్చి 26 ( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మిషన్ భగీరథ నీటి కనెక్షన్లకు మోటార్లు అమర్చకూడదని మున్సిపల్ కమిషనర్ సైదులు మరియు ఏఈ రాజశేఖర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ క్రింది విషయాలను వెల్లడించారు, మిషన్ భగీరథ నల్లా పైపులకు డైరెక్ట్ మోటార్లు పెట్టి నీటిని లాగడం చట్టరీత్యా నేరం. ఇలా చేయడం వల్ల ఇతర ఇళ్లకు నీటి సరఫరా తగ్గి, తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి మోటార్లు అమర్చినట్లు తెలిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,మోటార్లను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రతి ఇంటికి సమాంతరంగా నీరు అందేలా చూడటమే తమ లక్ష్యమని




కమిషనర్ పేర్కొన్నారు.ప్రజలందరూ మున్సిపాలిటీకి సహకరించి, నీటిని పొదుపుగా వాడుకోవాలని వారు కోరారు.

## వేసవి లో జాగ్రత్త లు పాటించాలి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: వేసవి ఎండల నేపథ్యంలో...ప్రజలు జాగ్రత్త గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వాతావరణ మార్పులు ప్రజా ఆరోగ్యం అనే అంశం మీద పోలీస్, వైద్యంఆరోగ్యం, వ్యవసాయ,గ్రావీ ంణభివృద్ధి శాఖ మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ శాఖ, తదితర శాఖలకు సంబందించిన అధికారులతో కలెక్టర్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు వడ దెబ్బకి ఎలాంటి నష్టాలు కలగకుండా.. ..శాఖల వారీగా... వారి పరిధిలో..తీసుకోనున్న యాక్షన్ ప్లాన్ ను కలెక్టర్ ముందుగా ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రయి వేట్,ప్రభుత్వ విద్యార్థులకు,గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు, ఆశ వర్కర్ లకు,ూూ ప్యాకెట్ లు అలాగే వడ దెబ్బ కి సంబందించిన మందులను పంపిణి చేయాలన్నారు.అన్నీ జీపీ, వార్డ్ ల లో,బస్ స్టేషన్ లలో, పోలీస్ స్టేషన్,నిర్మాణాలు జరిగే ప్రాంతాల లో,లేబర్ అడ్డా ల వద్ద కూలి పని చేసే కార్మికుల కోసం చలి వేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.వడ దెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నవారిని అనగా చిన్న పిల్లలు,అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి గ్రాస్తులను ఉ ందుగానే గుర్తించి వారికీ తగు జాగ్రత్తలు తీసుకునేలా ఆరోగ్య కార్యకర్తల ద్వారా తెలియచేయాలనీ సూచించారు.అలాగే అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థ లలో,అంగన్వాడీ కేంద్రాలలో ూూ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో




బయటకు వెళ్లకూడదని....ముఖ్యం గా పిల్లలు, వృద్దులు, గర్భిణీ లు చాలా జాగ్రత్త గా ఉండాలన్నారు.తరచుగా తాగునీరు,మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్లు,లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సూచించారువడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై.. ప్రజలకు ఎప్పటికప్పుడు...అవగాహన కలిగించాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు.తీవ్రమైన ఎండ, వడ దెబ్బను ఎదుర్కొనేందుకు ప్రజలు చెయవలిసినవి,చేయకూడని జాగ్రత్తలను తెలిపే పోస్టర్ అలాగే వేసవి లో పశు సంరక్షణ కి సంబందించిన పోస్టర్ లను ఈ సందర్భంగా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్,అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్,ఏసీపీ పండరి చేతన్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి, డి,ఆర్డీ ఓ,జిల్లా వ్యవసాయ అధికారి, విద్యుత్ శాఖ రాజు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పి. ఒ. ఇ. ఎమ్ విధానంతో అరుదైన క్యాన్సర్ వ్యాధి బాధితుడికి ఉపశమనం




మిర్యాలగూడ మార్చి 26 (ప్రజా దర్బార్):- తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాకు చెందిన 20 ఏళ్ల యువకుడికి అరుదైన రక్త క్యాన్సర్ అయిన అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా వ్యాధితో యశోద హాస్పిటల్ లో చేరినట్లు పేట యశోద హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. గురువారం మిర్యాలగూడలో వివరాలు ఆయన వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. జ్వరం, రక్తస్రావ లక్షణాలతో ఆసుపత్రికి చేరిన యువకుడికి యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు సకాలంలో చికిత్స ప్రారంభించారు. ఆధునిక వైద్య పరీక్షలతో వ్యాధిని నిర్ధారించి, ఏటీఆర్ఏ మరియు ఆర్సెనిక్ ఆధారిత కెమోథెరపీ అందించారు. చికిత్స సమయంలో రోగికి రక్తం, ప్లేట్లెట్ మార్పిడి, యాంటీబయోటిక్స్, యాంటీఫంగల్స్ అందించారు. బహు శాఖల వైద్య బృందం సమన్వయంతో రోగిని నిరంతరం పర్యవేక్షించారు. చికిత్సకు రోగి మంచి స్పందన చూపడంతో ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. చివరకు రోగిని స్థిరమైన ఆరోగ్య స్థితిలో డిశ్చార్జ్ చేసి ఫాలోఅప్‌కు సూచించారు. ఈ ఘటన యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక కేన్సర్ వైద్య సేవలకు మరో ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

## సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలి

### బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్

ప్రజా దర్బార్. నేరేడుచర్ల :సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం పేరు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు గురువారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దివంగత నేత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ...... దేశ స్వాతంత్రం కోసం అలాగే ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటం లో పాల్గొని అసమాన పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలిచిన ధీరుడు అని అట్టడుగు వర్గాల కుటుంబాల పిల్లలు చదువుకోవాలనే ఆకాంక్షతో సూర్యాపేట కేంద్రంగా ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు సేకరించి అట్టి సొమ్మును పేద కుటుంబాల పిల్లల చదువు కోసం వినియోగించి ఎందరినో గొప్ప వ్యక్తులుగా శక్తులుగా తీర్చిదిద్ది తన యావత్ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచినప్పటికీ చిల్లిగవ్వ ఆస్తి సంపాధించకుండా నిరాడంబ జీవితం గడిపిన బొమ్మగాని ధర్మభిక్షం పేరు సూర్యాపేట



జిల్లాకు పెట్టడం ఎంతైనా సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పుల లక్ష్మీనారాయణ బీసీ సంఘం నాయకులు ముత్యాల భాస్కర్ బుడిగే చంద్రయ్య గౌడ్ చామకూరి వీరయ్య గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్ బండి శ్రీనివాస్ అనిల్ కొండ రాము గౌడ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- వైద్యులు అందుబాటులో ఉండాలి - రోగులకు సమయానుగుణంగా వైద్యం అందించాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకం:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు,సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్,పిల్లల వార్డు,ఇన్ పేషెంట్ వార్డులను,మందుల నిల్వలను పరిశీలించారు. ఓపీ ద్వారా ప్రతి రోజు ఎంత మంది వైద్యం పొందుతున్నారు? అలాగే ఎంత మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు జరిగాయి? అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీల ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని,అందుకు తగ్గట్లుగా వైద్యాధికారులు, ఆశాలు పని చేయాలన్నారు. ఇన్ పేషేంట్ వార్డులోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు? అని కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఆసుపత్రి లోపల,పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని,చెట్లను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. అనంతరం అదే మండలంలోని రాఘవాపూర్,మన్నాన్‌పల్లి,లింగంపల్లి,కొన్నె, రామచంద్రాపురం,ఇటిక్యాల పల్లి గ్రామాల్లో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,నాణ్యతాప్రమాణాలను తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని,లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ సామాగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి,ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి,గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని,అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తదనంతరం అదే మండలంలోని మన్నాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో కేంద్రంలో నమోదైన చిన్నారుల ఎత్తు,బరువు కొలతలను పరిశీలించారు. పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించడం ఎంతో ముఖ్యమని,ప్రతి చిన్నారి ఎత్తు,బరువు వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి,వారికి ప్రత్యేక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అలాగే చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకొని,వృద్ధి చార్టుల ఆధారంగా పిల్లల ఆరోగ్య స్థితిని విశ్లేషించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకమని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం,గుడ్లు,పాలు, పప్పులు తదితరాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ విధానం,వంటశాల పరిశుభ్రత, పిల్లల హాజరు వివరాలను పరిశీలించారు. అలాగే గర్భిణీ స్త్రీలు,బాలింతలకు అందిస్తున్న సేవలు,పోషణ కార్యక్రమాల అమలు విధానంపై వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను కూడా పరిశీలించి,సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని మన్నాన్ పల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి,ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన విధానం,విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి చదువు స్థాయి,అర్థం చేసుకునే సామర్థ్యాన్ని కలెక్టర్ పరీక్షించారు. పాఠ్యాంశాల బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించి,ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ పర్యటనలో హౌసింగ్ పీడీ మాత్రు నాయక్,ఇతర సంబంధిత అధికారులు,అంగన్వాడీ టీచర్లు,ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పంచాంగం వివాదం... పూజారి ఆత్మహత్యాయత్నం!

## - శ్రీరామనవమి కల్యాణంపై రాజకీయ వివాదం తీవ్రత -- పురుగుల మందు తాగిన పురోహితుడు



పర్వతగిరి(ప్రజాదర్బార్) మార్చి 26:వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామంలో రాజకీయ వివాదాలు ఓ పూజారిని ఆత్మహత్యాయత్నానికి దారితీశాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన వెంకటాచార్యులు అనే పురోహితుడు గత 30 సంవత్సరాలుగా పురోహిత్యం చేస్తూ వస్తున్నారు. ఇటీవల ఉగాది పర్వదినం సందర్భంగా చెప్పే పంచాంగం విషయంలో గ్రామంలో వివాదం చెలరేగింది. ఎన్నో ఏళ్లుగా ఒక రాజకీయ నాయకుడి ఇంటివద్ద నిర్వహిస్తున్న పంచాంగాన్ని ఈసారి గ్రామ బొడ్రాయి వద్ద నిర్వహించాలని గ్రామస్తులు, సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సూచించారు. అయితే, వెంకటాచార్యులు పంచాంగాన్ని మళ్లీ అదే ఇంటివద్ద నిర్వహించడంతో వివాదం మరింత ముదిరింది. అనంతరం కాంగ్రెస్ నాయకులకు పంచాంగం చెప్పలేదని వారు ప్రశ్నించినట్లు సమాచారం. ఇదే సమయంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణపై మరో వివాదం తలెత్తింది. మల్యా తండా, ఏనుగల్లు గ్రామాలుగా పంచాయతీలు వేరు కావడంతో ఉత్సవాలను రెండు చోట్ల నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో సీతారాముల కల్యాణోత్సవానికి తనను పక్కన పెట్టి మరో పూజారిని నియమిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటాచార్యులు బుధవారం గ్రామ బొడ్రాయి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన గ్రామస్థులు వెంటనే ఆయనను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది.

**“నాకు సంబంధం లేదు” -- సర్పంచ్ తొర్రి పద్మ**

ఈ ఘటనపై ఏనుగల్లు సర్పంచ్ తొర్రి పద్మ స్పందిస్తూ, పూజారి ఆత్మహత్యాయత్నానికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గతంలో గుట్టపై శ్రీరామనవమి ఉత్సవాలు జరిగినప్పటికీ, ఆ ప్రాంతం ప్రస్తుతం మల్యా తండా పంచాయతీ పరిధిలోకి వెళ్లిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలోనే హనుమాన్ గుడి వద్ద ఉత్సవాలు నిర్వహించాలని గ్రామస్తుల సమక్షంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వెంకటాచార్యులను ఉత్సవాల నుండి తప్పించలేదని, తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అసత్యమని పేర్కొన్నారు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

**ఉత్కంఠలో గ్రామం**

ఒక పంచాంగం వివాదం, రాజకీయ విభేదాలు చివరకు పూజారి ప్రాణాలపైకి రావడం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రస్తుతం వెంకటాచార్యుల ఆరోగ్య పరిస్థితిపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# యశోద ఆసుపత్రిలో అరుదైన గుండె శస్త్ర చికిత్స

## వివరాలు వెల్లడించిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్




నిజామాబాద్ మార్చి 26: ప్రజా దర్బార్ ప్రతినిధి: గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న వృద్ధురాలికి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను యశోద ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్ గురువారం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎస్సై భార్య 80 ఏళ్ల వయసున్న అనీస్ ఫాతిమా అనే రోగి, గత 2-3 సంవత్సరాలుగా శ్రమ చేసినప్పుడు ఆయాసం, అలసట వంటి ఫిర్యాదులతో యశోద ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. ఆమెకు తీవ్రమైన ఏయోర్టిక్ స్టెనోసిస్ (ఏయోర్టిక్ వాల్వ్ మూసుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఆమె శస్త్రచికిత్స చేయించుకోవడానికి భయపడి, నొప్పితో కొద్దికాలంగా బాధపడుతుందన్నారు. ఆమె సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రికి చేరుకున్నప్పుడు, డాక్టర్ విశాల్ ఖంటే,డాక్టర్ మహమ్మద్ వహాజ్ అలీ ఆమెకు మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ (ఎం ఐ సి ఎస్/ కీ హోల్ హార్ట్ సర్జరీ) చేయించుకోవాలని సలహా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సర్జరీలో ఎముకను కోయకుండా రోగికి కీ హోల్ హార్ట్ సర్జరీ (వీ×జూ–ూఎ=) చేశారు. ఇది ఒక కొత్త సాంకేతికత, అత్యాధునిక పరికరాలతో చికిత్స నిర్వహించగా సర్జరీ సక్సెస్ అయి వేగంగా కోలుకోవడం జరిగిందని డాక్టర్ విశాల్ తెలిపారు. శస్త్రచికిత్స జరిగిన 4 రోజుల తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేశామని, చికిత్స విజయవంతం కావడంతో ప్రస్తుతం, శస్త్రచికిత్స జరిగిన ఒక నెల తర్వాత, ఆపరేషన్ చేసిన చోట నొప్పి మినహా ఆమెకు ఎటువంటి లక్షణాలు లేవని రోజువారి కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోగలుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు బొమ్మగాని ధర్మం బిక్షం విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలి

## గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 26, జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ అఖిల భారత గీత పనివాళ్ల సంఘం జాతీయ అధ్యక్షులు బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి వేడుకలు గురువారం కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిరంకుషోత్త ప్రభుత్వానికి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా విముక్తి కోసం దున్నేవానికి భూమి అని సాయిధ పోరాటం నడిపి తన బ్రతుకు ప్రజల కోసమని పోరాటాలు నిర్వహించి మూడుసార్లు శాసనసభలో రెండుసార్లు పార్లమెంటులో ప్రజల పక్షాన నిలబడి గొంతు వినిపించిన ఎర్రటి సూర్యుడు ధర్మ బిక్షం అని అన్నారు కల్లు గీత వృత్తిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సహకార సంఘాలను ఏర్పాటుచేసి కల్లుగీత వృత్తిని రక్షించిన గీత జన కల్పవృక్షం ధర్మ భిక్షం అని అన్నారు వారు చిరస్మరణీయులని ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు ధర్మ భిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో,మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ దళిత నాయకుడు బి సంజీవ్ రావు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ గణేష్ గౌడ్ మైనార్టీ నాయకులు హమీద్ జయ సులోచన తిరుపతమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

# కమ్మేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం విజయవంతం..



చేవెళ్ల, మార్చి 26(ప్రజాదర్బార్ ): కమ్మేట గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఉత్సాహభరితంగా సాగింది. శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం, స్థానిక శివాలయ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. సేవా భావంతో ముందుకు వచ్చిన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై తమ నిబద్ధతను చాటారు. “నాట్ మీ, బట్ యూ” అనే ఎన్ఎస్ఎస్ సూక్తిని ఆచరణలో చూపించారు. శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఎం. రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథిగా శ్రీ దయానంద ఆర్య హాజరై విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం అందించారు. “యువతే దేశ దీప్తి” అనే అంశంపై మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సత్యనిష్ఠ, నైతిక విలువలు అలవరచుకోవాలని సూచించారు. విద్య, పట్టుదల, స్వీయ నియంత్రణతో విజయాలను సాధించవచ్చని పేర్కొన్న ఆయన, నిర్లక్ష్యం వల్ల కలిగే నష్టాలపై హెచ్చరించారు. సమాజంలో ఐక్యత, సమానత్వం పెంపొందించేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఆత్మనిర్భరత, సేవా భావం, భక్తి వంటి విలువలను జీవన విధానంగా అవలంబించాలని సూచించారు. శిబిరం ముగింపులో వాలంటీర్లలో కొత్త ఉత్సాహం, సేవా స్ఫూర్తి పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించిందని పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే



చేవెళ్ల, మార్చి 25(ప్రజాదర్బార్ ): ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామేనా వార్డు, ఎనిమిదో వార్డులో నిర్మించిన కావలి శేఖర్, తుమ్మలపల్లి రాజప్పలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి లతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ లో సర్వసభ్య సమావేశం




బషీరాబాద్ మార్చి 26 (ప్రజా దర్బార్) బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నవాంధ్గి లో గురువారం నాడు సర్వసభ్య సమావేశం సీఈఓ వెంకటయ్య,ప్రత్యేక అధికారీ రాంచందర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం సీఈఓ,ప్రత్యేక అధికారీ మాట్లాడుతూ మండల పరిధిలో పీఎసిఎస్ ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరడం జరిగింది. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని,యూరియా కోసం రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకొని పిఏసిఎస్ లో యూరియా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పూర్ మేనేజర్ పి.రాములు, పిఏసిఎస్ సిబ్బంది రాజశేఖర్, బందెప్ప,ఫారుక్,తుకారాం, పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన గిర్ధవార్ ఆర్ఐ వెంకటస్వామి.



బాన్సువాడ : నసురుల్లాబాద్: మార్చి 26 ప్రజాదర్బార్. నసురుల్లాబాద్ మండల పరిధిలోని దుర్కి, సంగెం గ్రామాల చౌకధర దుకాణాలను గిర్ధవార్ వెంకటస్వామి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారుల నమోదు వివరాలు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సరుకులు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో, పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఐ డీలర్ కు సూచించారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం, అక్రమాలకు తావివ్వొద్దని స్పష్టం చేశారు. అలాగే తూకం, నిల్వలు, లబ్ధిదారుల జాబితా, సరుకుల లెక్కలు సక్రమంగా ఉండాలని, రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

## పంట కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి-షరతులు లేకుండా రైతుల వద్ద పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు




చింతకాని ప్రజా దర్బార్ మార్చ్ 26...(ప్రతినిధి) చింతకాని మండల కేంద్రంలోని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు,రైతులు పండించిన ధాన్యశీ, మొక్కజొన్న పంటను మార్క్ పెడ్ ద్వారా కొనుగోలు చేయాలని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, మధిర నియోజవర్గ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చింతకాని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న మాట్లాడుతూ ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ప్రశ్నించారు.ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న ఎకరానికి 27 క్వింటాలు మాత్రమే కొంటామనే నిబంధనను ఉపసంహరించుకోవాలని మొక్కజొన్న వరి ధాన్యాన్ని రైతుల వద్ద పంట మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు గోనే సంచులు,పట్టాలు ట్రాన్స్ ఫోర్టు సమస్యలు రాకుండా కృషి చేయాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తిరిగి పునరావృతం కాకుండా చూడాలని నెలల తరబడి రాత్రి పగలు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడి గాపులు కాచే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.కాటాలను వెంటనే వేసి లారీల సమస్య తలెత్తకుండా కుంటి షాక్ లు చూపెట్టకుండా ముందుగానే లారీలను ఏర్పాటు చేసి లారీల ద్వారా ట్రాన్స్ ఫోర్ట్ చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అమౌంట్ తో సహా వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, మద్దిని బసవయ్య, రౌతు అప్పారావు, మడుపల్లి కిరణ్ , గడ్డం రమణారావు, తోటకూరి వెంకటనరసయ్య, బల్లి వీరయ్య ,మాదిలేని రవి,గడ్డం కోటేశ్వరరావు, దేశ బోయిన ఉపేందర్, నక్కన బోయిన శాంతారావు, సిపిఎం పార్టీ మండల కమిటీ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో ఇంధన కొరత లేదు... పుకార్లను నమ్మొద్దు:జిల్లా కలెక్టర్



నిర్మల్, మార్చి 26(ప్రజాదర్బార్, ప్రతినిధి) జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు కనిపిస్తున్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అపోహలేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ వద్ద తగిన నిల్వలు ఉన్నట్లు ధృవీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్, సరఫరా ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు అదనపు కలెక్టర్లు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు 'పానిక్ బాయింగ్'కు పాల్పడవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలకు అవసరమైన ఇంధన వనరులు నిరంతరం అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.

# దళిత క్రైస్తవులపై మనువాద సుప్రీంకోర్టు జడ్జి వ్యాఖ్యలను ఖండిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం




ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి,26,షాపూర్ నగర్ సాగర్ హోటల్ నుండి ఉషోదయ టవర్ చౌరస్తా వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దళిత క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులపై మనువాద బిజెపి సుప్రీంకోర్టు జడ్జి దళిత క్రైస్తవులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ జాతీయ ఓబిసి అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జె జెమ్స్ అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ప్రధాన కార్యదర్శి వై బాలరాజు దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో కుల మతాల విద్వేషాలను అంటరానితనాన్ని దూరం చేసి విద్యతోటే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని విద్య వైద్యం సేవలు అందించిన చరిత్ర క్రైస్తవ మతానికి ఉందని గుర్తు చేశారు బ్రిటిష్ వాళ్లు వెళ్లిపోయిన తర్వాత భారతదేశానికి స్వాతంత్రం వచ్చినాక భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కోసం పటిష్టమైన భారత రాజ్యాంగాన్ని తయారుచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజలకు అందించారని భారత రాజ్యాంగం తెలిసిన సుప్రీంకోర్టు జడ్జిలు ఆర్ఎస్ఎస్ బిజెపి మతచాందస్ల ఉచ్చులో పడి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం భారతదేశ ఐక్యతకు ప్రజాస్వామ్య లౌకికానికి బంగం అని అన్నారు భారతదేశంలో వివిధ కులాలు మతాలు వివిధ సంస్కృతులు ఉన్నాయని కులము ఏదైనా భారత పౌరుడు తాను నచ్చిన మతములో ఉండవచ్చని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుందని అన్నారు మనువాద మతఛాందస్తుల మధ్యన లౌకిక ప్రజాస్వామ్యుల మధ్యన జరుగుతున్న పోరును లౌకిక ప్రజాశక్తులు గుర్తించి తీవ్రంగా ఖండించి భారత రాజ్యాంగాన్ని భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు బి సంజీవరావు మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే తీర్పులు సరికావన్నారు అనంతరం దళిత సంక్షేమ సంఘం యువజన నాయకులు భూదాల ఆనంద్ బాబు అబ్రహం వెంకటరావు నిరసన తెలియజేశారు నిరసనకారులను జీడిమెట్ల పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు వ్యక్తిగత కూచిక తకపై విడుదల చేశారు,

# మూగబోయిన "స్వచ్ భారత్ కా ఇరదా" పాట పరకాలలో నిలిచిన చెత్త సేకరణ

## పేరుకుపోతున్న వ్యర్థాలు, ప్రజల ఆందోళన

పరకాల ప్రజాదర్బార్ మార్చి26: పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో గత కొద్దిరోజులుగా చెత్త సేకరణ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.ప్రధాన రహదారుల్లో మాత్రమే కనిపిస్తున్న స్వచ్ఛ వాహనాలు.ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరించాల్సిన మున్సిపల్ వాహనాలు (స్వచ్ఛ ఆటోలు) రాకపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇంట్లోనే చెత్త సంచుల్లో నిండిన పరిస్థితి.వాహనాలు రాకపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను బయట వేయలేక,ఇంట్లోనే ఉంచుకోలేక సతమతమవుతున్నారు. విధిలేక కొందరు వీధుల చివరన,ఖాళీ స్థలంలో చెత్తను పారవేస్తున్నారు. ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ఈ చెత్త కుప్పల నుండి దుర్వాసన వెదజల్లుతూ, దోమలు,ఈగలు వృద్ధి చెందుతున్నాయి. ఇది అంటువ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలకు అవసరమైన డీజిల్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడమా లేదా నిర్వహణ లోపాల కారణమా...? గతంలోనూ ఇలాంటి సమస్యలు తలెత్తినప్పటికీ, శాశ్వత



పరిష్కారం చూపకపోవడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీకి పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నా, కనీసం చెత్తను కూడా సేకరించకపోవడం దారుణం" అని పలువురు వార్డు వాసులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి,తక్షణమే వాహనాలను విధుల్లోకి తీసుకురావాలని,పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# యువత సామ్రాజ్యవాద దోపిడిని ఎదిరించడానికి నడుంబిగించాలి..

## భగత్ సింగ్,రాజగురు, సుకదేవ్ ల 95 వ వర్థంతి :సి ఐ టి యు రక్తదాన శిబిరం:రిటైర్డ్ టీచర్ కొండల్ రెడ్డి

మెదక్ ప్రతినిధి, మార్చి 26: ( ప్రజా దర్బార్) నేటి యువత సామ్రాజ్యవాద దోపిడిని ఎదిరించడానికి నడుం బిగించవలసిన అవసరం ఉందని రిటైర్డ్ టీచర్ కొండల్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్వాతంత్ర్య ఉద్యమ అమరవీరులు భగత్ సింగ్, రాజగురు సుకదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా సి. ఐ.టి.యూ , వ్యవసాయ కార్మిక సంఘం,ఎస్.ఎఫ్. ఐ, డి. వై.ఎఫ్. ఐ సంఘాల ఆధ్వర్యంలో మెదక్ కేవల్ కిషన్ భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరాన్ని రిటైర్డ్ టీచర్ కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్, రాజగురు సుకదేవ్ ల స్ఫూర్తిగా పెట్టుబడి దారి వ్యవస్థను, సామ్రాజ్యవాద దోపిడీని ఎదిరించడానికి నడుము బిగించాల్సిన అవసరం ఉందని అన్నారు.23 సంవత్సరాల అతి చిన్న వయస్సులో భగత్ సింగ్ దేశం కోసం ఉరికంబం ఎక్కారని కొనియాడారు.12 సంవత్సరాల వయస్సు లోనే భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆకర్షితుడు అయి అనాడే బ్రిటీష్ సామ్రాజ్యవాద దోపిడి తో పాటు దేశంలోని పెట్టుబడిదారి వ్యవస్త ను, సామాజిక దోపిడీని ఎదిరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారని అన్నారు.నేడు భారత దేశంలో కూడ సామాజిక ,ఆర్థిక దోపిడే బ్రిటిష్ కాలం మాదిరిగానే కొనసాగుతుందని అన్నారు.నాడు బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో కీలక సమయాల్లో స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో కొందరు బ్రిటిష్ అనుకూల వైఖరి తీసుకోగా నాడు భగత్ సింగ్ లాంటి నాయకులు ఆ పద్ధతులను విభేదించి పోరాడినారన్నారు.నేడు కూడా దేశంలో పరిపాలకులు సామ్రాజ్యవాదంతో రాజీ వైఖరి అవలంబిస్తున్నందున నేటి యువత, ప్రజానీకం సామ్రాజ్య వాదాన్ని ఎదిరించే పోరాటం నడాపాల్సిన



అవసరం ఉందన్నారు.నేడు ప్రపంచంలో సామ్రాజ్య వాద కాంక్ష తో కొనసాగుతున్న యుద్ధం వల్ల మన దేశంలో గ్యాస్ కొరత, పెట్రోల్ డీజిల్ కొరతఏర్పడిందన్నారు.దీని ప్రభావం పిల్లల హాస్టల్స్, క్యాంటిన్స్, హోటల్స్ మూత పడే పరిస్తితి వచ్చిందన్నారు. ఈ సామ్రాజ్య వాద యుద్ధం ఇలానే కొనసాగితే నిత్యవసర సరుకుల కొరత, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభానికి దారి తీస్తుందన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాట అమరుల స్ఫూర్తిగా దేశంలో ఉద్యమాలు నడపాల్సిన అవసరంఉందనిఅన్నారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహించిన సంఘాలను, రక్త దాతలను కొండల్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సి. ఐ.టి.యూ జిల్లాకార్యదర్శిఏ.మల్లేశం,కోశాధికారి కే.నరసమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం, వివిధ సంఘాల నాయకులుగౌరయ్య,సంతోష్,గణేశ్వరెడ్డి,నరేందర్, కవిత,వెంకట్,ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిధి సిబ్బంది , డాక్టర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి జితేందర్ యాదవ్ రాజీనామాలి

ముత్తారం,మార్చి26(ప్రజాదర్బార్)గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ కష్టనష్టాల్లో కాంగ్రెస్ పార్టీ వెంట నిలబడి పార్టీ బలపరిచేందుకు కృషి చేసిన పోతారం గ్రామానికి చెందిన చెల్కల జితేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్టీ ఒడుదొడుకుల్లో కూడా ఖర్చుకు వెనుకాడకుండా కార్యకర్తలను కాపాడేందుకు తాను నిరంతరం శ్రమించానని తెలిపారు.కరోనా సమయంలో కూడా పార్టీ మారకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నానని పేర్కొన్నారు.అయితే పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్తల సమస్యలపై పార్టీ పెద్దలు సరైన స్పందన చూపడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.పార్టీ మారుతూ నాయకత్వంపై విమర్శలు చేసే వారికి మాత్రం ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమని ఆయన అన్నారు.ఒక కార్యకర్త కుటుంబ పోషణ కోసం ఉపాధి కల్పించాలని కోరినా సంవత్సరా ల తరబడి కాలయాపన చేస్తూ మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితులు నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా



చేసి,కాంగ్రెస్ పార్టీతో పాటు రాజకీయాలకు కూడా స్వస్తి పలుకుతున్నట్లు జితేందర్ యాదవ్ ఒక ప్రకటన తెలిపారు.

# అధికారుల ప్రకటనలు విభిన్నం... బంకుల యాజమాన్యాల చర్యలు భిన్నం

చేవెళ్ల, మార్చి 26 (ప్రజాదర్బార్):పెట్రోల్, డీజిల్ నిల్వలపై అధికారుల ప్రకటనలు ఒకవైపు ఉండగా, బంకుల యాజమాన్యాల వైఖరి మరోవైపు కనిపిస్తోంది. జిల్లాలో ఇంధనం సమృద్ధిగా ఉందని అధికారులు చెబుతుండగా, కొన్ని పెట్రోల్ బంకులు మాత్రం "నో స్టాక్" బోర్డులు ఏర్పాటు చేసి మూతపడటం గమనార్హం.ఇంధనం లేదంటూ బంకులు మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర అవసరాల కోసం బయలుదేరిన వారు బంకు నుంచి బంకుకు తిరుగుతూ ఇంధనం కోసం తంటాలు పడుతున్నారు. కొన్నిచోట్ల పొడవైన క్యూలు దర్శనమిస్తున్నాయి.ఈ విషయంపై స్పందించిన అధికారులు జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేదని, సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని స్పష్టం చేస్తున్నారు. అయితే బంకుల యాజమాన్యాలు మాత్రం సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని పేర్కొంటూ బంకులను మూసివేస్తున్నాయి.ఇరు వర్గాల మాటలు భిన్నంగా ఉండటంతో వినియోగదారుల్లో అయోమయం నెలకొంది. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నా




# సిసి రోడ్లతో గ్రామాలకు మహర్ధశ.

దండేపల్లి, మార్చి 26(ప్రజా దర్బార్) : సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్ధశ వస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు.దండేపల్లి మండలంలక్ష్మి కాంతపూర్ గ్రామపంచాయతీ పరిదిలోని బిక్కన్ గూడ గ్రామంలో 18 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా రోడ్డు లేక పోవడంతో గ్రామస్థులు చాల ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతపూర్ సర్పంచ్ మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న ,పద్మల్ పురి కాకో బాయి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కుడ్మెత సోము,గ్రామస్థులు పుట్టపాక శ్రీనివాస్, కాశెట్టి శంకరయ్య, కొత్తపల్లి నర్సయ్య పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయానికి వంట పాత్రలు విరాళం

బషీరాబాద్ మార్చి 26 (ప్రజా దర్బార్) బషీరాబాద్ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం ఫంక్షన్ హాల్ కి తమ వంతుగా తండ్రి కీర్తి.శే. బాలకిషన్ జి తోతల జ్ఞాపకార్థం భార్య శాంతా భాయి కుమారులు ఓం ప్రకాష్ తోతల,గోపాల్ దాస్ తోతల, శ్యాంసుందర్ తోతల,రాజు తోతల ఒక లక్ష రూపాయల విలువజేసే వంట పాత్రలు (వంట బోగోనిలు, స్టవ్, టేబులు,మొదలగు సామానులు) దేవాలయానికి విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన వారికి శాశ్వత ధర్మకర్త యం.నారాయణ రావు మహారాజ్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల తైబజార్ వేలంపాట 12లక్షల ఒక వెయ్యి రూపాయలు

కుల్కచర్ల, మార్చి 26(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ వార్వళ్ళ అంజిలయ్య,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తైబజర్ వేలంపాట నిర్వహించారు.వేలంపాటలో గ్రామానికి చెందిన పర్సపురం వెంకట్రాములు 12లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలం పాట పాడి తైబజర్‌ను దక్కించుకున్నారు. వేలం పాట డబ్బులను గ్రామపంచాయతీ నిబంధనాలకు లోబడి చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ కుమార్,వార్డు సభ్యులు కడుమూరి రాంరెడ్డి,వినోద్ కుమార్,ఉత్తర కుమారి,బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్,నీరటి కర్ణయ్య, రామస్వామి,ఉరడి చంద్రయ్య, సత్యయ్య, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



## రామ కల్యాణం లోక కల్యాణం

**- కాందూరి వేంకటేశ్వర్లు**



ఈ లోకంలో ఆదర్శ పురుషుడు ఎవరయ్యా అంటే? శ్రీరామచంద్రుడు మాత్రమే అని చెప్పగలం.
ఆదర్శ స్త్రీ ఎవరు అంటే మహా సాధ్వి సీతమ్మ తల్లి మాత్రమే చెప్పగలం.
ఇందుకు తార్కాణం రామాయణ కావ్యం . రామాయణం మానవ జీవితాన్ని సంస్కరించగలిగినటువంటి మహాకావ్యమని చెప్పొచ్చు.
సత్యనిష్ట
ధర్మ నిరతి
పరోపకార చింతన
తల్లిదండ్రుల వాత్సల్యం
అన్నదమ్ముల అనుబంధం భార్యాభర్తల పవిత్ర సంబంధం
గురుభక్తి ,శిష్యానురక్తి
స్నేహ ధర్మం ,జీవకారుణ్య భావన
ఇలా జీవిత పార్శ్వాలన్నింటికో దర్పణం పడుతుంది రామాయణం.
రామాయణ కావ్య ఆవిర్భావం
ఒక రోజు నారద మహర్షి వాల్మీకి ఆశ్రమానికి రావడం జరుగుతుంది.
అప్పుడు వాల్మీకి
ధర్మ నిరతుడు
సత్య నిష్టాపరుడు
క్షమా గుణం కలవాడు
గొప్ప పరాక్రమంతుడు
ఆడిన మాట తప్పనటువంటివాడు
ఏకపత్ని వ్రతుడు
మొదలైన మహోన్నత సుగుణాలు కలిగినటువంటి పరిపూర్ణ మానవుడు ఎవరైనా ఉన్నారా? అని అడుగుతాడు.
దానికి నారదుడు
చిరునవ్వుతో ఇక్ష్వాకు కులదీపకుడు ,కోసలేంద్రుడు అయిన రామచంద్రుడు ఉన్నాడని సమాధనం చెప్పి,రామచంద్రుని గురించి వివరించాడు.
వాల్మీకి రఘునందనుడి సుగుణాలను మనసులో మల్లె వేస్తూ! శిష్యుడు భారద్వాజుడు వెంట రాగా తమసా నదికి వెళ్లి, స్నాన,సంధ్యాధులు ముగించుకొని, తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఒక చెట్టు పైన క్రౌంచ పక్షుల జంట ఆనందపరవశంతో విహరిస్తుండగా ఒక వేటగాడు ఆ పక్షి జంటలో
మగ పక్షిని తన క్రూరమైన బాణంతో నేలకూలుస్తాడు. అది విలవిలలాడుతుండగా!
ఆడ పక్షి వలవల మంటూ గాయపడ్డ పక్షి చుట్టూ తిరుగుతూ విలపిస్తుంది.
ఈ దృశ్యం చూసిన ఋషి హృదయం శోకమయమైంది.
" మనిషాద ప్రతిష్టాం
త్వమగమః శాశ్వతీ: సమాః శ్రీ
యత్ క్రౌంచ మిధునాదేకం
మవధీకామ మోహితం" శ్రీశ్రీ ఓకిరాతుడా! క్రౌంచ పక్షి జంట పరవశిస్తున్న సమయంలో మగ పక్షిని క్రూరంగా చంపిన నీవు శాశ్వతంగా అపకీర్తి పాలవుతావు. అన్న మాటలు యాదృచ్ఛికంగా మహర్షి నోటి వెంట శ్లోకం గా రావడం జరిగింది.
తరువాత ఆశోకమే శ్లోకమై శ్రీరామ కథకు శ్రీకారం చుట్టింది.
అందుకే ఆదికావ్యం రామాయణంఅయితే !
ఆదికవి గా వాల్మీకి మహర్షి ప్రసిద్ధి గాంచాడు.
వాల్మీకి మహర్షి సంస్కృత భాషలో రామాయణ మహా కావ్యాన్ని అనుష్టుప్ ఛందస్సులో
24 వేల శ్లోకాలు ,7కాండలతో పూర్తి చేశాడు. తదనంతర కాలంలో తెలుగు లో గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం,భాస్కర రామాయణం, మొల్ల రామాయణం,
హిందీ లో తులసీ రామాయణం, తమిళ కంబన్ రామాయణం ఇలా చాలా రామాయణాలు వచ్చాయి. మన సనాతన సంప్రదాయాన్ని, మన సంస్కృతిని, మన జీవన శైలిని, విలువల్ని ,మొత్తంగా మన ఉనికిని,గమ్యాన్ని నిర్దేశించే ప్రధాన సూత్రాలన్నీ రామాయణంలో చెప్పబడ్డాయి. కైకమ్మ మాటల్ని తండ్రి మౌన ఆదేశం గా భావించి, పితృవాక్పరిపాలనా ధర్మాన్ని పాటించిన ధర్మ స్వరూపుడు రామచంద్రుడు. ఆయన పరిపూర్ణతను ఆవిష్కరిస్తూ 64 సుగుణాలను వాల్మీకి రామాయణంలో చెప్పాడు. నాయకునిగా, రామునిలోని క్షాత్రం, క్షమ, దండన,స్నేహశీలత దాన గుణం,అపరి గ్రహం, అణుకువ మొదలైన సుగుణాలు ప్రజల జీవితాల్లో వెన్నెల్ని కల్పించాయి.
"రామో విగ్రహవాన్ ధర్మః"
అని వాల్మీకి మహర్షి మారీచుని చే పలికించాడు.
క్షమ కు చిరునామా రాముడు– వీరత్వం క్షమతో ప్రకాశిస్తుంది తన అరణ్యవాసానికి కారణమైన మందరను క్షమించడమే కాదు ఆమెను వేరెవరు శిక్షించకుండా కట్టు దిగటం చేశాడు. తన ఆరో ప్రాణమైన సీతమ్మను అరణ్యంలో ఇబ్బంది పెట్టిన కాకాసురుణ్ణి క్షమించాడు. రావణాసురుడు యుద్ధ రంగంలో అలసిపోతే కొంతసేపు సేదతీరి కొత్త రథం ఆయుధాలతో తిరిగి రమ్మని చెప్పిన క్షమా మూర్తి ఆయన ఇలా రాముని సుగుణాలు అనేకం.
ముఖ్యంగా శ్రీరాముని అస్తిత్వానికి మూలాధారం అతడు ఆచరించిన ధర్మం మాత్రమే!
"అమూర్తమైన ధర్మం ఒక రూపాన్ని ధరిస్తే అది శ్రీరాముని గా వుంటుంది". అని చెప్పడంలో ఏమాత్రం శిశువుక్తి కానే కాదు. ధర్మమంటే కేవలం ఆచార వ్యవహారాలు మాత్రమే కాదు. వ్యష్టిని సమిష్టిని సమన్వయం చేస్తూ విశ్వక్రమాన్ని కాపాడే నైతిక శక్తి. ఈ క్రమంలో ఘర్షణ ఏర్పడిన ప్రతిసారి వ్యక్తిగత ప్రయోజనం కంటే సమిష్టి ప్రయోజనానికే ప్రాధాన్యత ఇచ్చి తన గమ్యాన్ని లోక ప్రయోజనం కొరకై సాగించాడు రామచంద్రుడు.
అందుకే రాముడు మనకు ఆరాధ్య దైవం అయినాడు.
రామాయణం మన జీవన పారాయణమైంది.
అలాంటి రామ కథ విన్నా!
రామ కళ్యాణం చూసినా !
మన జీవితం ధన్యమే కదా!

## ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి..!

### నిరుద్యోగుల సమస్యలపై చలో అసెంబ్లీకి పిలుపునిస్తే అక్రమంగా అరెస్టు -జనగాం రాజకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు



హుస్నాబాద్ మార్చి 26 ప్రజాదర్బార్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ప్రతి అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి ఇవ్వాలని చలో అసెంబ్లీని ముట్టడిని పిలిపిస్తే తనను గురువారం తెల్లవారుజామున పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఉద్యోగ భర్తీ నియామకాల గురించి చర్చించకుండా అసెంబ్లీని అధికార పక్షం ప్రతిపక్షాలు తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత ఓట్లతో అధికారంలో వచ్చిన రాష్ట్ర ప్రభుత్వము నేడు ఉద్యోగ నియామకాలు జరపకుండా నిరుద్యోగ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తున్నయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడిన పిలిపిస్తే పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పోలీసులతో ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు ప్రభుత్వాలు చేసిన పోరాటాలను ఆపలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ శాఖలో ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఆత్మ బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో నాటినుండి నేటి వరకు అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేయడం సిగ్గుచేటువని ఆయన అన్నారు. ఇప్పటికైనా రెండు లక్షల ఉద్యోగాలకే నోటిఫికేషన్ విడుదల చేసి యువతకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోలీసుల అక్రమ అరెస్టులు నిర్బంధాలతో ఉసీఎం అసెంబ్లీలో ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి.





దండేపల్లి, మార్చి 26(ప్రజా దర్బార్) : ?దండేపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గురువారం ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు నిర్వహిస్తున్న కూలీలపై ఒక్కసారిగా తేనెటీగలు విరుచుకుపడటంతో పలువురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. అటవీ ప్రాంతంలో సుమారు 120 మందికి పైగా కూలీలు ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమయ్యారు. వారు గుంతలు తవ్వుతున్న సమయంలో, సమీపంలోని చెట్టుపై ఉన్న తేనెతుట్టె ఏదో కారణం చేత కదిలింది.

దీంతో ఒక్కసారిగా వేల సంఖ్యలో తేనెటీగలు కూలీలపై దాడి చేశాయి.?తేనెటీగల దాడితో భయాందోళనకు గురైన కూలీలు ప్రాణాలు కాపాడుకోవడానికి అడవిలో చెల్లాచెదురుగా పరుగెత్తారు. అయినప్పటికీ, తేనెటీగలు వదలకుండా వెంటాడి కుట్టడంతో దాదాపు 18 మందికి పైగా గాయపడ్డారు. తేనెటీగల దాడిలో గాయపడిన కూలిలను వెంటనే 108 అంబులెన్స్ లో దండేపల్లి ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

కాగా దాడిలో శశి,గంగ,పద్మ,సత్తన్న,సుజాతల పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం లక్సెట్టిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు వైద్యాధికారి సతీష్ తెలిపారు. ?సమాచారం అందుకున్న వెంటనే ఎంపీడివో జాగర్లమూడి ప్రసాద్, టిఏ జగన్ గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చేవెళ్లలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్‌కు ఘన సన్మానం



చేవెళ్ల, మార్చి (ప్రజాదర్బార్ ): చేవెళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు.పూలదండలు,పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం చేపడుతున్న చర్యలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలల అభివృద్ధి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి, విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం




ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 26(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని మర్యాద పురుషోత్తముడు హిందువుల ఆరాధ్యదైవం హిందుత్వానికి ప్రతీకగా నిలిచిన "శ్రీరాముని జయంతిని" మరియు శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా








సామూహికంగా శ్రీ రామ రక్షా స్తోత్రమును పారాయణం చేశారు. సహ ఆచార్యులు రాజశ్రీ శ్రీరామ నవమి విశిష్టతను తెలియజేయగా ప్రధానాచార్యులు సారథి రాజు విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ , పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్ , అధ్యక్షులు కొండావార్ సంజీవ్ , కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ ,సహా కార్యదర్శి దర్బార్ నవీన్ ప్రబంధకారిణి సభ్యులు కంది మానాజీ , కందొల్ల దత్తాత్రి , ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రీ రామున్ని ఆదర్శంగా తీసుకుని అతని గుణగణాలు పెంపొందించుకుని ఉత్తమ భావి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ శ్రీ రామ నవమి గురించి , శ్రీ సరస్వతీ విద్యాపీఠం గురించి సంక్షిప్తంగా తెలుపుతూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల యొక్క స్థాపన గురించి దాని వికాస యాత్ర గురించి వివరించారు. అనంతరం విద్యాపీఠ ఆవిర్భావ నిధిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దు సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ నిలువలు



ములుగు ప్రతినిధి, మార్చి 26(ప్రజాదర్బార్): జిల్లా ప్రజలకు సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల నిలువలు ఉన్నాయని ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ వంట గ్యాస్ మరియు పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంధన నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీల వద్ద సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని, ముందస్తు బుకింగ్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా డీలర్లు, రీటైల్ యూనిట్లు, సివిల్ సప్లైస్ అధికారులతో సమన్వయం చేయడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ప్రజలెవరు సోషల్ మీడియాలో,ఇతర మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలను, వదంతులను నమ్మి ఆందోళనకు గురికా వద్దని కోరారు.ఇంధనాన్ని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## స్లేట్ ఎక్స్లెన్స్‌లో డిజిటల్
# మాక్ ఎన్నికలు విజయవంతం






జన్నారం, మార్చి 26(ప్రజాదర్బార్) జన్నారంలోని స్లేట్ ఎక్స్లెన్స్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన 'డిజిటల్ మాక్ ఎలక్షన్స్' విజయవంతంగా పూర్తయ్యాయి. విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రత్యేకతగా, 9వ తరగతి విద్యార్థి రాగుల అవినాష్ స్వయంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఓటింగ్ నిర్వహించారు. ప్రతి విద్యార్థికి యూనిక్ ఓటర్ ఐడి, పాస్వర్డ్ ఇచ్చి డిజిటల్ పద్ధతిలో ఓటు వేసే విధానం అమలు చేశారు. దీనివల్ల ఎన్నికల పారదర్శకత, గోప్యతపై విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం లభించింది. పాఠశాలను నాలుగు హౌస్‌లుగా విభజించి, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తదితర పదవులకు విద్యార్థులు ఓటు ద్వారా ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతికతతో కూడిన ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు పరిచయం చేయడం ముఖ్యమని అన్నారు. ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించగా, విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారు.

## ఎంపీపీఎస్ పాఠశాలలో
# వార్షికోత్సవం ఘనంగా



జన్నారం, మార్చి 26 (ప్రజాదర్బార్) జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ ఎంపీపీ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గురుకులాల్లో 22 సీట్లు సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషితోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన వందేమాతరం ఫౌండేషన్ సీఈఓ రవీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతూ సమాజానికి విలువలు కలిగిన పౌరులుగా తయారు చేయడంలో ఈ పాఠశాల ముందుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్కల్ సర్పంచ్ జక్కు సుష్మ--భూమేష్, జన్నారం సర్పంచ్ అజ్మీరా కళావతి--నందు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, విద్యాశాఖ అధికారులు ఎం. భరత్, ఏ. సత్యనారాయణమూర్తి, చౌదరి, విజయలక్ష్మి, మండల



విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్, ముజఫర్ అలీ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



జన్నారం, మార్చి 26 ( ప్రజాదర్బార్) జన్నారం మండలంలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీతారాముల వేషధారణలో ఆకట్టుకుని అందరినీ అలరించారు. చిన్నారులు రాముడు, సీతమ్మ వేషాల్లో మెరిసిపోతూ ప్రదర్శనలు ఇవ్వడం విశేషంగా నిలిచింది. వారి అభినయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిక్కు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయురాలు సౌందర్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వేషధారణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులను ప్రారంభించాలి.
## - ఏబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు.

ప్రజాదర్బార్,కరీంనగర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-ఎబివిపి కరీంనగర్ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులను ప్రారంభించి, విశ్వవిద్యాలయాలన్ని బలోపేతం చేయాలి అని శాతవాహన యూనివర్సిటీఉపకులపతి(వీసీ) ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ శాతవాహన విద్యాలయం 2009లో ఏర్పడి నుంచి కేవలం అరకొర వసతులతో, తక్కువ సంఖ్యలో కోర్సులను ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి అనేక దఫాలుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొత్త కోర్సులను ఏర్పాటు చేయాలి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి అని విద్యార్థి సంక్షేమం దృష్ట్యా పోరాటం చేస్తూనే ఉన్నది. ఈ దశలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాల, ఏం.ఫార్మసీ, లా కళాశాల వంటి కోర్సులు తీసుకురావడం పట్ల ప్రస్తుత ఉపకులపతి కృషి అభినందించదగ్గ విషయం. అయితే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సైన్స్ విభాగంలో ఎం.ఎస్సీ - జువాలజీ, జియాలజీ, స్టాటిస్టిక్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్ వంటి కోర్సులను: బీఈడీ, ఎంఏ హిందీ, సంస్కృతము, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, లైబ్రరీ సైన్స్ వంటి కొత్త కోర్సులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను, పరిశోధన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కి వినతి పత్రం అందించారు.



ఈ ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థి చైతన్యానికి తోడ్పాటు నందించే విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి డిమాండ్ ఉన్న కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా తీసుకురావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ నందు, శ్రీనివాస్, మహేష్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి మెడికల్ బోర్డు
# అక్రమాలపై ఏసీబీ ఉచ్చు!

**- 2014 నుండి 2025 వరకు జరిగిన 'అన్-ఫిట్' నియామకాలపై సమగ్ర విచారణ - దళారులు, అధికారుల పాత్రపై నిఘా.. విచారణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - ఉన్న ఉద్యోగాలు ఊడతాయా? ఆందోళనలో కార్మికులు.. అక్రమార్కులకేనన్న సర్కార్!**

కొత్తగూడెం, మార్చి 26 ప్రజా దర్బార్: సింగరేణి కాలరీస్‌లో గత పదేళ్లుగా సాగుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ (వైద్య కారణాలతో ఉద్యోగ విరమణ) ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2014 నుండి 2025 వరకు మెడికల్ బోర్డు ద్వారా అన్-ఫిట్ సర్టిఫికేట్లు పొంది, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇప్పించిన ప్రతి కేసును ఏసీబీ చేత విచారణ చేయించాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో 14 ఏళ్ల కాలంలో (2000-2014) కేవలం 3,859 కేసులు మాత్రమే నమోదు కాగా, 2014 నుండి 2023 మధ్య కాలంలో ఈ సంఖ్య ఏకంగా 13,000 మార్కును దాటడం విశేషం. ఇంత తక్కువ కాలంలో వేల సంఖ్యలో కార్మికులు అకస్మాత్తుగా 'అన్-ఫిట్' ఎలా అయ్యారనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తోంది. ఇందులో కొంతమంది అధికారులు, యూనియన్ నాయకులు మరియు దళారులు కుమ్మక్కై, రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు వసూలు చేసి నకిలీ వైద్య ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కార్మికుల్లో కలవరం - ప్రభుత్వ స్పష్టత ఈ విచారణ వార్తలతో సింగరేణి కార్మిక క్షేత్రంలో ఒక్కసారిగా కలకలం రేగింది. "కొత్త ఉద్యోగాలు ఇవ్వడం పక్కన పెట్టి, ఉన్న ఉద్యోగాలను తీసేస్తారా?" అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం, నిజాయితీగా అనారోగ్యంతో ఉన్న వారి వారసులకు ఎటువంటి ముప్పు ఉండదని భరోసా ఇచ్చింది. కేవలం ఫోర్జరీ పత్రాలు, లంచాల ద్వారా అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని మాత్రమే




టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో ఉండటంతో, ఇక్కడి మెడికల్ బోర్డు రికార్డులపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో బోర్డులో పనిచేసిన డాక్టర్ల ఆస్తులు, వారి కాలంలో పాస్ అయిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్రమాలు తేలితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, వారసులను ఉద్యోగాల నుండి తొలగించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. విచారణ కాలం: 2014 - 2025. ప్రధాన ఆరోపణ: నకిలీ వెన్నునొప్పి, కంటి చూపు సమస్యల సర్టిఫికేట్లతో అన్-ఫిట్ కావడం. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా నిజమైన కార్మికుల న్యాయం చేకూరాలని హక్కులను కాపాడాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి

# ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మాణం. గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం.

## సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్.

మెదక్ ప్రతినిధి, మార్చి 26:( ప్రజా దర్బార్ ) ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నాడు మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల వ్యాయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టిప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికి సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం రవాణా ఇబ్బందులు తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు . గ్రామ అభివృద్ధికి



ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గాప్రసాద్ (నాని), పంచాయతీ కార్యదర్శి అరుంధతి , గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు నవీన్ ,మల్లేశం, నాగరాజు, కొమ్ముల రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికి ముస్తాబు.
# - కళకళలాడుతున్న పచ్చని పందిళ్లు.






దండేపల్లి,మార్చి 26 (ప్రజా దర్బార్) : లోక కళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి దండేపల్లి మండలం ముస్తాబవుతోంది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రామాలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా కళ్యాణ వేదికల వద్ద ఏర్పాటు చేసిన పచ్చని పందిళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.?ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఉపశమనం కలిగించేలా ఆలయ కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాయి. పాత కాలపు పద్ధతుల్లో, ప్రకృతికి దగ్గరగా ఉండేలా పచ్చని మామిడి ఆకులు, పూల మాలలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయాలకు రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

## నాచారం లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం - పరమేశ్వర్ రెడ్డి

- నాచారం, మార్చి 26( ప్రజాదర్బార్) వేసవి లో ప్రజల దాహార్తి ని తీర్చుడానికి చలివేంద్రాలు దోహద పడతాయని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాచారం హెచ్ ఎం టి నగర్ ప్రధాన రోడ్డు మార్గం లో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధిగా పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభిచారు. ఎండా కాలంలో ప్రజల దాహం తీర్చుడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన వి ఎస్ ప్రకాష్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంత్ గౌడ్, జి కృష్ణ రెడ్డి, కాప్రా సాయి, మహేష్ యాదవ్, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశ్వత్థామ రెడ్డి, భువన గౌడ్, సునీల్ రెడ్డి, యూసుఫ్, కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు, సుధాకర్ రెడ్డి, షరీఫుద్దీన్, ఫిరోజ్, రేవంత్, షాహిద్, పాషా, నరేష్, చి. నరేష్, రఘు, కృపాకర్, రాజేష్, శశి, బాల్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డిఉమ, సునీత, సుష్మిత, మమత, విజయమ్మ, యాస్మీన్ పాల్గొన్నారు.




## ఏసీబీ వలలో మామడ ఎస్ఐ



నిర్మల్, మార్చి 26(ప్రజాదర్బార్, ప్రతినిధి) నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ ఎస్సై గా పని చేస్తున్న తీగల అశోక్ రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో గురువారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. భూ తగాదా విషయంలో బాధితునిపై చీటింగ్ కేసు నమోదు చేయకుండా ఉండేందుకు ఎస్సై అశోక్ రూ. 20 వేలు డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని అందజేస్తున్న క్రమంలో ముందస్తు సమాచారం ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కరీం నగర్ కోర్టు లో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ మధు స్పష్టం చేశారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను వాట్సాప్ నెంబర్ 9440446106 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# మిర్యాలగూడలో నఖిలీ బ్రాండ్ లతో బియ్యం సరఫరా కలకలం

## - ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన బియ్యం బ్రాండెడ్ వ్యాపారులు- బియ్యం వ్యాపారి నివాసంపై హైకోర్టు అడ్వకేట్ బృందం తనిఖీలు






మిర్యాలగూడ, మార్చి 26 (ప్రజా దర్బార్):– మిర్యాలగూడ పట్టణంలో బియ్యం వ్యాపారి ఇంట్లో గురువారం ఢిల్లీలోని హైకోర్టు అడ్వకేట్ జనరల్ బృందం తనిఖీ కలకలం రేపింది. స్దానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ బియ్యం వ్యాపారి చీదళ్ళ గోపి ఇంట్లో ,వ్యాపార కార్యాలయం తదితర ప్రాంతాలలో ఢిల్లీ హైకోర్టు అడ్వకేట్ జనరల్ ప్రతినిధులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలలో పలురకాల బియ్యం బస్తాల బ్రాండ్లను నకిలీవి ముద్రించి వ్యాపారం సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే బస్తాల ముద్రణలకు ఎలాంటి అనుమతులు లేకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఆయనపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి . దీంతో కర్ణాటక తమిళనాడు, తెలంగాణకు చెందిన పలువురు బియ్యం బ్రాండెడ్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో గోపి పై ఫిర్యాదులు చేశారు. ఫిర్యాధుపై విచారణ ప్రారంభించిన హైకోర్టు ప్రత్యేకంగా అడ్వకేట్ జనరల్ లను నియమించి తనిఖీలకు ఆదేశించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు నుంచి వచ్చిన బృందం ప్రతినిధులు ఒకటో పట్టణ సీఐ నాగభూషణ్ రావు ను కలిసి పోలీసుల ఎస్కార్ట్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. గోపికి చెందిన పట్టణంలోని బ్లూవేల్ ప్యాలెస్ తో పాటు రెడ్డి కాలనీలో ఆయన నివాసంతో పాటు వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు. తనిఖీల లో ఎఫ్ సి ఐ సమీపంలో బ్రాండెడ్ బస్తాలను ముద్రిస్తున్న పరిశ్రమలో విస్తృతంగా తనిఖీలు చేసి పలు బ్రాండ్లకు సంబంధించిన బస్తాలను వారు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా పిడుగురాళ్లలోని మరో బస్తాల ముద్రించే కేంద్రంలో ప్రధానంగా మిర్యాలగూడకు చెందిన బ్రాండ్ల బస్తాలను ముద్రిస్తున్నట్టు వారు గుర్తించారు. ఢిల్లీలోని హై అడ్వకేట్ జనరల్ బృందం బియ్యం వ్యాపారిపై తనిఖీల చేయడం పట్టణంలో బియ్యం వ్యాపారులలో చర్చనీయాంశంగా మారింది.

# మూడు కమిషనరేట్లలో విలీనం సరికాదు స్థానిక ఎమ్మెల్యేకు సమాచారమివ్వరా?

## జిహెచ్ఎంసి విభజనపై అసెంబ్లీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,మార్చ్ 26 (ప్రజాదర్బార్) రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు పోలీస్ కమిషనరేట్లలో విభజించడం సరికాదని స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా చేయడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియలో స్థానిక ఎమ్మెల్యే అయిన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు చర్యలు చేపట్టారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని హైదరాబాద్, సైబరాబాద్,ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో విభజించడం వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధి విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రజలు సమస్యలతో తిరగాల్సి వస్తోందన్నారు. పాలన సౌలభ్యం దృష్ట్యా నియోజకవర్గాన్ని ఒకే కమిషనరేట్ పరిధిలోకి తీసుకురావాలని, ముఖ్యంగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హనుమాన్ నగర్ సమస్యపై కూడా ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇది ప్రభుత్వ భూమి కావడంతో ఇళ్ల పట్టాలు ఇవ్వలేమని తెలిపిన విషయాన్ని గుర్తుచేసి, ప్రస్తుతం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి: చింతకాని ఎస్సై వీరేందర్





చింతకాని ప్రజా దర్బార్ మార్చ్ 26...(ప్రతినిధి) రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు చింతకాని మండలంలోని కోదుమూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడవడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలి




మిర్యాలగూడ, మార్చి 26 ప్రజా దర్బార్ :– మిర్యాలగూడ మున్సిపాలిటీ లో 2026–2027 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ. 76.88 కోట్ల ఆమోదం తెలిపింది. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 79.70 వ్యయం అంచనా వేశారు. పన్నులు 16.92 కోట్లు పన్నేతర ఆదాయం 9.20 కోట్లు, గ్రాంట్లు 48 కోట్ల 56 లక్షలు, డిపాజిట్లు అప్పుల రూపంలో రెండు కోట్ల 20 లక్షల రూపాయలు చూపించారు మొత్తంగా 76.88 కోట్లు ఆదాయ అంచనా బడ్జెట్ రూపొందించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో చార్జెడ్ వ్యయం 20.25 కోట్లు ఇతర నిర్వహణ వ్యయం 48.8 కోట్లు డిపాజిట్లు అడ్వాన్సులు 2.20 కోట్లు మున్సిపల్ పన్ను నుండి అభివృద్ధి పనులు 3.81 కోట్లు రూపంలో మొత్తంగా 79.70 కోట్లు వ్యయంగా చూపించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం నుండి జీతాలు పొరుగు సేవలు ఉద్యోగాల జీతాలు వారు సిద్ధ నిర్వహణ కరెంటు బిల్లులు రుణ వాయిదాల చెల్లింపు, 10 శాతం నిధులతో హరితహారం పనులకు కేటాయించారు. అదేవిధంగా మున్సిపల్ సొంత నిధుల నుండి 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనార్టీ ప్రజల నివసించే ప్రాంతాలలో, మురికివాడలో ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పన కోసం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. మిగిలిన మున్సిపాలిటీ నిధులను పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం సమీకృత సంతల అభివృద్ధి, జంతు వలశాలల నిర్మాణం శాస్త్రీయ పద్ధతిలో డంప్యార్డుల నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయ వ్యయాలను క్లుప్తంగా వివరించారు. ఆ తర్వాత సాధారణ సమావేశం నిర్వహించి 23 అంశాల ఏజెండాను సభ్యుల ముందు ఉంచగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో ప్రధానంగా స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ లో ఉన్న 180 షాపులకు బహిరంగ వేలం నిర్వహించుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రస్తుత వేసవి కాలం దృశ్య పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటర్ సప్లై మెయింటెనెన్స్, వివిధ వార్డులలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముందుగా మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. అన్ని రంగాలలో పట్టణాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోని మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణాభివృద్ధి కోసం కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్న, ట్రాన్స్కో డి ఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలి వివాహానికి సనాతన హిందూ సేవా సమితి భరోసా

వరంగల్(ప్రజాదర్బార్)మార్చి26:సనాతన హిందూ సేవా సమితి 169వ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ రైలు పట్టాల సమీప ప్రాంత నివాసి, అనాథ దివ్యాంగురాలు వెల్దండి నాగరాణి వివాహానికి అండగా నిలిచింది. దాతల తోడ్పాటుతో పెళ్లి పీటలెక్కుతున్న ఆమెకు కావాల్సిన బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారులు అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేశ్, సభ్యులు బదుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, మేకల శశికాంత్, నగునూరి సంతోష్, పేర్ల భరత్, మేరుగు కరుణాకర్ పాల్గొని సామగ్రిని పంపిణీ చేశారు.

# నరేష్ రాజుకు స్వర్ణనంది ఉగాది పురస్కారం



ప్రజా దర్బార్ కొడంగల్ మార్చ్ 26 :- సేవ, విద్య రంగాల్లో మూడు దశాబ్దాల పైగా నిరంతర కృషికి గుర్తింపుగా నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజుకు ఉగాది స్వర్ణానంది పురస్కారం ప్రశంస పత్రం అందుకున్నారు, చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు డివి. నరేష్ రాజుకు స్వర్ణ నంది ఉగాది అవార్డు ప్రకటించారు,ఈ ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ దైవాజ్ఞ శర్మ సాంఖ్యక శాస్త్ర నిపుణులు, డాక్టర్ శివ నరసింహ స్వామి, మురళీధరన్ నంబ్రతి కేరళ చేతుల మీదుగా ఉగాది స్వర్ణ నంది అవార్డును డివి. నరేష్ రాజు అందుకున్నారు, డివి నరేష్ చేపట్టిన విద్యారంగంలో చేసిన సేవలను గుర్తింపుగా ఉగాది స్వర్ణ నంది అవార్డు అందజేశామని ఆయన చేసిన సేవలను కొనియాడారు,పాఠశాల వ్యవస్థాపకులు డివి. లక్ష్మీ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, బంధువులు ప్రిన్సిపల్ డి వి. నరేష్ రాజును అభినందించారు.

# సిద్ధార్థ హై స్కూల్ లో ఘనంగా కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు




భీమారం / జగిత్యాల /మార్చి 26 (ప్రజాదర్బార్ ) జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి స్టేజ్‌పై నడుస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు చెప్పిన పద్యాలు, నృత్యాలు, పాటలు, చిన్న చిన్న ప్రసంగాలు అందరినీ అలరించాయి. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి. గణేష్ మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ ఒక ముఖ్యమైన మైలురాయి అని, చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, వేదికపై మాట్లాడే ధైర్యం వంటి లక్షణాలు అభివృద్ధి చెందాలని తెలిపారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామ ప్రజలకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. చివరగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు అందజేయబడినవి. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగించారు

# శ్రీ మహాలక్ష్మి యాగాన్ని విజయవంతం చేయాలి



మిర్యాలగూడ మార్చి 26 (ప్రజా దర్బార్):–లోక సౌఖ్యం కోసం శుక్రవారం నుండి జరగనున్న ఈ మహాలక్ష్మి యాగాన్ని విజయవంతం చేయాలని శ్రీ శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. గురువారం యాగ వివరాలను మిర్యాలగూడ పట్టణ ప్రముఖులు వివిధ సంఘాల పెద్దలతో కలిసి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా యాగాలు జరుగుతున్నాయని అందులో భాగంగా ప్రజల సౌఖ్యం కోసం మిర్యాలగూడలో మొట్టమొదటిసారిగా ఐదు రోజులు పాటు యాగాలు జరుగుతున్నందున మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అందరికీ లక్ష్మి కటాక్షం సిరిసంపదలు ప్రసాదించాలని ఉద్దేశంతో చేయబడే యాగాలకు ప్రజలందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఐదు రోజులపాటు జరిగే ఉదయం సాయంత్రం యాగానికి అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాగ నిర్వాహకులు పురుషోత్తం రెడ్డి,గూడూరు శ్రీనివాసరావు,వెలుగు నాగరాజు మిట్టపల్లి సత్యనారాయణ,మిట్టపల్లి అశోక్, మధుసూదన్ రెడ్డి, గందే రాము,ముక్కపాటి వెంకటేశ్వరరావు,మారం శ్రీనివాస్, మాలోతు దశరథ నాయక్ ,కొండ లింగయ్య మాధవి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ సమాజంలో శాంతి భద్రతలపై అవగాహన అవసరం:మాజీ డీజీపీ అంజనీ కుమార్



రాజేంద్రనగర్ మార్చ్ 26 (ప్రజాదర్బార్) ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రొబేషనరీ డీఎస్పీ శిక్షణార్థులకు ప్రత్యేక గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. రిటైర్డ్ డీజీపీ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై,అర్బన్ సొసైటీలో కమ్యూనలిజం,లా అండ్ ఆర్డర్ ప్రభావం అంశంపై ప్రసంగించారు. నగర ప్రాంతాల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. చిన్న స్థాయి మత సంబంధిత వివాదాలను నిర్లక్ష్యం చేస్తే అవి పెద్ద సమస్యలకు దారి తీసి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తాయని హెచ్చరించారు. శాంతి భద్రతల నిర్వహణలో కమ్యూనిటీ పోలిసింగ్ కీలకమని,అన్ని మతాలను సమానంగా గౌరవించే సెక్యులర్ దృక్పథంతో అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ రవికాంత్ రెడ్డి లు హాజరు - కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్, సీఈఓ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్): తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇన్చార్జి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈ ఓ రవికాంత్ రెడ్డిలు, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పర్సన్ ఇన్ చార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార శాఖ కార్యదర్శి



సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇన్చార్జిలతో మాట్లాడి సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ బడ్జెట్ ను ఆమోదించారు. సిబ్బంది సర్వీసు రూల్స్ లో మార్పులు, రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, సహకార బ్యాంకు ద్వారా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు చేపట్టడం, మహిళా సంఘాలకు రుణాలు, డిపాజిట్ సేకరణ, తదితరాంశాలపై సమావేశంలో చర్చించి సూచనలు చేశారు.

# షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ యువకులకు షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా రుణాలు

### - ఎస్ సి యాక్షన్ ప్లాన్ 2025- 26 కింద లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీతో రుణాలు
### - షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం చైర్మన్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

(ప్రజాదర్బార్/ మహబూబునగర్): షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, కల్పిస్తూ తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో మహబూబ్ నగర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ సి యాక్షన్ ప్లాన్ 2025- 26 కింద లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు( 90 శాతం సబ్సిడీ), మూడు లక్షల రూపాయల విలువైన త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో( ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు(70 శాతం సబ్సిడీ), మూడు లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల (5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ, పశుసంవర్ధక, పట్టుపురుగుల పెంపకం/ ఉద్యానవన, చిన్న నీటిపారుదల మరియు విద్యుదీకరణ యూనిట్లకు భూమి కలిగి ఉన్నవారు. అభ్యర్థి సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1.50000/- రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2,00,000/- రూపాయలు మించకుండా ఉండాలి. మీసేవ నుండి పొందిన కులం అలాగే ఒక సంవత్సరం లోపు ఆదాయ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన( బి.పి.ఎల్) కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

అర్హత ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు టీ.జీ.ఓ.బి.ఎం.ఎస్ ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత పత్రాలు ఎస్ సి కార్పొరేషన్ కార్యాలయం మహబూబ్నగర్ జిల్లా, రూమ్ నంబర్ 105, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్ లో 2 జిరాక్స్ కాపీలు సమర్పించాలి.

దరఖాస్తుల నమోదు ప్రక్రియ 26.03.2026 నుండి 02.04.2026 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 984990 5996 నెంబర్ కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## మెప్మా ద్వారా చేపట్టిన పనులను సమీక్షించిన అదనపు కలెక్టర్

### గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన సమావేశం






(ప్రజాదర్బార్/ మహబూబునగర్): స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు సూదన్‌నాయక్ గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌హాల్ లో మెప్మా ద్వారా చేపట్టిన కార్యక్రమాల,ఇతర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ, ఏఎంసీ, డీఎంసీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు అలాగే అన్ని డివిజన్ ల రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పశువుల కార్యక్రమాన్ని పరిశీలించిన తదనపు కలెక్టర్



(ప్రజాదర్బార్/మహబూబునగర్):స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు సూదన్‌నాయక్ గురువారం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి జిల్లా కేంద్రం లోని చైతన్య జూనియర్ కళాశాల, జలజం జూనియర్ కళాశాలలో ఆస్తి పన్ను వసూళ్లను పరిశీలించారు. పన్నుల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఆంగ్లిస్ట్ పాఠశాల విద్యార్థులకు

# రోడ్డు భద్రతపై అవగాహన

### - ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 26: అర్రివ్ అలీవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ వారు ఆంగ్లిస్ట్ హై స్కూల్, ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎహ్.జితేందర్ రెడ్డి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, రాంగ్ రూట్‌లో వాహనం నడపకూడదు, బైక్‌పై ముగ్గురు ప్రయాణించకూడదు, మద్యం సేవించి వాహనం నడపకూడదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

అని విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిఎహ్.జితేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జైనూర్లో శ్రీ రామ నవమి వేడుకలు

## శోభాయాత్ర,సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 26: పవిత్రమైన శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జైనూర్లో శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు భక్తుల హర్షధ్వానాల మధ్య శోభాయాత్ర జరగనుండగా, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించబడుతుందని జైనూర్ హనుమాన్ గురు స్వామి చాహకటి గణేష్ వెల్లడించారు. జైనూర్, సిర్పూర్(యు),లింగాపూర్ మండలాల నుండి హనుమాన్ స్వాములు, భక్తులు



పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంలో గురు స్వామితో పాటు అడ అరుణ్,పరశురాం, ముత్యపువార్ ప్రణయ్, గజానంద్,కడతాల చందు స్వాములు ఉన్నారు.

# భువనగిరిలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల ధర్నా

### -వివిధ డిమాండ్లపై జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన


యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26: భువనగిరి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ ఉద్యోగ సంఘాలు 1104,327, టీఆర్‌వీకే ఎస్,బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్‌ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,అన్ మ్యాన్డ్ మరియు సొసైటీ కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే పీస్‌రేట్ కార్మికులు,ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు,మీటర్ రీడర్లు,ఎస్ పీఎం కార్మికులు,హమాలీలకు జీఓ నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. 2026 పీఆర్‌సీ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌పీడీసీఎల్ కో-చైర్మన్ బొక్క పాండరీ రెడ్డి,ఉమ్మడి జిల్లా చైర్మన్ భాస్కర్ నాయక్,డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్,కో-




చైర్మన్ ఎడ్ల వెంకటేశ్, కన్వీనర్ బోట్ల రమేష్,కో కన్వీనర్ హరికృష్ణ,సాగిన రమేష్,బింగి శ్రీకాంత్,దాతరపు భాస్కర్,వైస్ చైర్మన్ బొట్ల నర్సింగరావు,బండ రవి,కోశాధికారి హేమలత,మహిళ ప్రతినిధి మహేశ్వరి, కార్యనిర్వాహక కార్యదర్శి అమరేందర్, ఈదయ్య,బాలకృష్ణ,సంయుక్త కార్యదర్శి భాస్కర్,శోభన్ బాబు,మల్లేష్ తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# జనగణనలో తప్పులకు తావులేకుండా పని చేయాలి

### - టెక్నికల్ సిబ్బందికి కలెక్టర్ సూచనలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26:** జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహనతో పనిచేసి ఎలాంటి తప్పులకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్,ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన--2027 ఫేజ్-1 గృహాల జాబితా,గృహ గణన (నూా) నిర్వహణకు సంబంధించి నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు,జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్‌లకు నిర్వహించిన చివరి రోజు శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని,సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డేటా సేకరణలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,జనగణన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

### -అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26: జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్‌లో ఉన్న మౌళిక వసతుల పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాల్‌లో భువనగిరి మండలంలోని సింగన్నగూడెం,బీబీనగర్,వంగపల్లి,నారాయణపూర్,పోచంపల్లి,జిబ్లక్ పల్లి గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వేగవంతంగా పూర్తి చేయాలని,



లబ్ధిదారులకు త్వరగా ఇండ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,హౌసింగ్ పీడీ శ్రీరాములు,ఆర్ అండ్ బి అధికారి సరిత, పీఆర్ ఈఈ దాసయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు ధర్మం భిక్షం

# సేవలు చిరస్మరణీయం

### - ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలి
### - గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26: పేద,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గీత కార్మికుల నాయకుడు బొమ్మగాని ధర్మం భిక్షం సేవలు చిరస్మరణీయమని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ధర్మ భిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసి,జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

సిపిఐ జిల్లా కార్యాలయంలో ధర్మ భిక్షం 15వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...ధర్మ భిక్షం మూడు సార్లు ఎమ్మెల్యేగా,రెండు సార్లు ఎంపీగా పనిచేసి గీత కార్మికుల హక్కుల కోసం అసెంబ్లీ,పార్లమెంట్‌లలో గళమెత్తారని గుర్తు చేశారు.

గీత వృత్తి అభివృద్ధి,పెన్షన్ పెంపు,ఎక్స్ గ్రేషియా చెల్లింపులు,కార్మికులకు సదుపాయాల కల్పన వంటి పలు అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్,జిల్లా కమిటీ సభ్యులు గాదెగాని మాణిక్యం,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,నాయకులు సామల భాస్కర్,బద్దం వెంకట్ రెడ్డి,పిన్నం జగన్,ఎండి బాబా,మామిండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనపురి సాంబశివుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

## -15వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, నాయకులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా నిరుపేదల పక్షాన కొనపురి సాంబశివుడు పోరాటం చేశారని,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు.బీఆర్ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు,తెలంగాణ ఉద్యమ నాయకుడు కొనపురి సాంబశివుడు అలియాస్ కునపూరి అయిలయ్య 15వ వర్ధంతిని గురువారం భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మరియు ఆయన స్వగ్రామం వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సాంబశివుడి స్థూపానికి,చిత్ర పటానికి కుటుంబ సభ్యులు,అభిమానులతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబశివుడు చేసిన పోరాటాలను గుర్తుకు చేసుకున్నారు.బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం సాంబశివుడు కొనసాగించిన పోరాటం మరువలేనివన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారన్నారు.

**ఎవరీ సాంబశివుడు...** మాజీ మావోయిస్టు,బీఆర్ఎస్ నేత సాంబశివుడిని ప్రముఖ గ్యాంగ్ స్టర్ నయీం హతమార్చిన సంగతి తెలిసిందే.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధూంధాం కార్యక్రమానికి వెళ్లి ఇన్నోవా వాహనంలో పదిమంది అనుచరులతో కలిసి తిరిగొస్తున్న సాంబశివుడిపై గోకారం గ్రామ స్టేజీ వద్ద రెండు కార్లలో వచ్చిన నయీం మనుషులు వేటకొడవళ్లు,గొడ్డళ్లతో కిరాతకంగా నరికి చంపారు.ఈ దాడిలో సాంబశివుడు అక్కడికక్కడే మరణించగా,మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.అనంతరం కొంత కాలం తర్వాత సాంబశివుడి తమ్ముడు,మాజీ నక్సలైట్ కోనపురి రాములును సైతం నయీం హతమార్చారు.ఈ హత్యతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉలిక్కపడింది. మావోయిస్టు ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న సాంబశివుడు,ఆయన తమ్ముడు రాములు హఠాత్తుగా పోలీసులకు లొంగిపోయి,తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ వచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చేరి రాష్ట్ర సాధన కోసం తీవ్రంగా కృషి చేస్తున్న సమయంలో మరణించడంతో నాటి బీఆర్ఎస్ నేతలంతా సాంబశివుడి మరణాన్ని తట్టుకోలేకపోయారు.సాంబశివుడు,రాములు హత్యల అనంతరం బీఆర్ఎస్ సర్కార్ కూడా నయీంపై ప్రత్యేక దృష్టి సారించి,కొన్నేళ్ల తర్వాత పక్కా ప్రణాళికతో నయీంను ఎన్ కౌంటర్ ద్వారా మట్టుబెట్టింది.అయితే,గురువారం సాంబశివుడి 15వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీలతో సంబంధం లేకుండా ఆయనను గుర్తుచేసుకున్నారు.సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన త్యాగాన్ని,పోరాటాన్ని యాదిజేసుకొని వాట్సాప్ స్టేటస్,ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్ లో ఆయన గొప్పతనాన్ని చాటుతూ పోస్టులు పెట్టారు. సాంబశివుడి పేరు మీద వచ్చిన విప్లవ గీతాలు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఆయన వర్ధంతి కార్యక్రమాలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

# యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలి..




గురువారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష ..

## - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

(ప్రజాదర్బార్/మహబూబునగర్): యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగేందుకు రైస్ మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త సూచించారు. గురువారం కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది రైస్ మిల్లర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మిల్లర్లకు ధాన్యం కేటాయింపులో ఉన్న సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో కొనుగోలు చేసిన ధాన్యంలో సుమారు 75 శాతం, బ్రోకెన్ ప్యాడి (విరిగిన వరి/బియ్యం) ఉండటంవల్ల మిల్లర్లు నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కారణంగా ప్రభుత్వం నిర్దేశించిన సివిల్ బిల్డింగ్ రైస్ (సీఎంఆర్) లక్ష్యాన్ని పూర్తిగా అందించడం కష్టం అవుతుంది అని చెప్పారు. దీనిపై మిల్లర్లకు కొంత సడలింపు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే పాడి రిక్రూమెంట్ సెంటర్ల (పి పి సి) సమీపంలో ఉన్న కొన్ని మిల్లులకు మాత్రమే మెరుగైన (ఫైన్), ఇతర మిల్లులకు దొడ్డు రకం ధాన్యం కేటాయించడం వల్ల వారు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందరికీ సమాన ప్రాధాన్యతతో ఫైన్, దొడ్డు రకం ధాన్యం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రవి సీజన్ లో రా రైస్ తీసుకోవడం కష్టమవుతోందని, మిల్లుల వద్ద ఫిబ్రవరిచి ధాన్యం నిల్వ ఉండడం వల్ల కూడా నష్టాలు వస్తున్నాయని చెప్పారు. అదనంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి ప్రభుత్వ గోదాములు ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లింగ్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 112 రైస్ మిల్లులు ఉండగా వాటిలో ఎనభై నాలుగు మిల్లులకు సీఎంఆర్ కోసం ధాన్యం కేటాయించామని తెలిపారు. ఇంకా పెండింగ్లో ఉన్న సీఎంఆర్ని అని వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని బి ఫాల్ట్ మిల్లర్లను ఆయన కోరారు. కొన్ని మిల్లులు 2-3నెలలు గడిచినా 10 శాతంకూడా సి ఎం ఆర్ అందజేసిన మిల్లర్లను అభినందించారు. మి ల్లింగ్ సామర్థ్యాన్ని బట్టి మిల్లుల జాబితాను అందించాలని సూచించారు. పి.పి.సి కేంద్రాలకు గన్ని సంచులు సమృద్ధిగా ఉండేలా చూడాలన్నారు. రవాణా కాంట్రాక్టర్లు తమకు కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించకూడదు అన్నారు. వాహనాలకు జియో ట్యాగింగ్ ఉందా లేదా అని ఎప్పటికప్పు డు పరిశీలించాలని చెప్పారు. రైతులు సరైన విధంగా ధాన్యం శుభ్ర పరచిన తరువాతే పి పి సి కేంద్రాలలో టోకెన్లు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మిల్లర్లు, అధికారులు సమన్వయం తో పనిచేసి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, డి ఆర్ డి ఓ నరసింహులు, రైస్ మిల్లర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సఖి సెంటర్ సేవలు మెరుగుపరచాలి

## - పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26: జిల్లాలో మహిళల భద్రత,సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సఖి సెంటర్ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సందర్శించారు. హౌసింగ్ బోర్డులో ఉన్న సఖి సెంటర్లో సిబ్బంది వివరాలు,అందిస్తున్న సేవలను పరిశీలించారు.బాధిత మహిళలకు అందుతున్న సహాయం, కేసుల స్వభావం,కౌన్సిలింగ్ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు.

అనంతరం మాసుకుంటలో నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని సందర్శించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అలాగే సింగన్నగూడెంలో నిర్మాణంలో ఉన్న బాల సదనం భవన పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఘోర ఘటన

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని తారక రాంనగర్ ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.వీధి కుక్కల గుంపు దాడి చేయడంతో ఓ చిన్నారి తీవ్రంగా గాయపడిన సంఘటన స్థానికులను కలచివేసింది.కుక్కల దాడిలో బాలుడి కనుగుడ్డు ఊడి పడడంతో అతడిని అత్యవసరంగా సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించా రు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.సమాచారం మేరకు,బాలుడు ఇంటి సమీపంలో ఆడుకుంటుం డగా అకస్మాత్తుగా అక్కడికి చేరుకున్న వీధి కుక్కల గుంపు అతనిపై దాడి చేసింది.చుట్టుపక్కల వారు అరుపులు విని వెంటనే స్పందించి కుక్కలను తరిమికొట్టి బాలుడిని రక్షించారు.అయితే అప్పటికే బాలుడు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పట్టణంలోని ఆర్ బి నగర్ లో మరో బాలుడిపై కూడా వీధి కుక్కలు దాడి చేశాయి.దీంతో ఆ బాలుడిని హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ ఘటనతో భువనగిరి పట్టణ ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ముఖ్యంగా చిన్నారులు బయటకు వెళ్లడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది.గతంలో కూడా ఈ ప్రాంతంలో వీధి కుక్కల సమస్యపై పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."అడపాదడపా కుక్కల నియంత్రణ పేరుతో చర్యలు చేపడుతున్నట్లు చెప్పినా,అవి కేవలం తాత్కాలికమే.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయడం లేదు" అని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని,చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా వీధి కుక్కల స్టెరిలైజేషన్,టీకాలు,మరియు పునరావాస చర్యలను వేగవంతం చేయాలని కోరుతున్నారు.ఈ ఘటన నేపథ్యంలో పట్టణంలో భద్రతా చర్యలను పటిష్టం చేయడం అత్యవసరమని పలువురు సూచిస్తున్నారు.వీధి కుక్కల సమస్యపై సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# జిల్లాలో ఇంధన కొరత లేదు...


## - భయంతో అధికంగా కొనుగోలు చేయవద్దు - అదనపు కలెక్టర్ వెంకారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ (ఎల్పీజీ) కొరత ఎక్కడా లేదని,భయాందోళనలతో అధికంగా కొనుగోలు చేయవద్దని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం కలెక్టరేట్లో సేల్స్ అధికారులు,పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించి ఇంధన సరఫరాపై సమీక్షించారు.జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని తెలిపారు.కొన్ని బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు కనిపించడం వదంతుల ప్రభావమేనని పేర్కొన్నారు.భయంతో ప్రజలు అధికంగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే విక్రయాలు పెరిగాయని,డబ్బాలు,క్యాన్లలో ఇంధన నిల్వ నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు.అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెట్పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు అవసరమైనంత మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని,అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని సూచించారు.

# పురపాలక బడ్జెట్పై సమీక్ష సమావేశం

## - గ్రీన్ బడ్జెట్కు ప్రాధాన్యం ఇవ్వాలి - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 26: జిల్లాలోని పురపాలక సంఘాల బడ్జెట్పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.గురువారం నిర్వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లతో కలిసి బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం బడ్జెట్లో కనీసం 10 శాతం గ్రీన్ బడ్జెట్కు కేటాయించాలని,అభివృద్ధి,నిర్వహణ పనులు,వేతనాలు తదితర అంశాలకు సముచితంగా నిధులు కేటాయించాలని సూచించారు. అలాగే అన్ని పురపాలక సంఘాల్లో కౌన్సిల్ను సంప్రదించి బడ్జెట్ సమావేశాలు నిర్వహించి,సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కమిషనర్ లు,మేనేజర్ లు,అకౌంటెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.







Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com